

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

సంపుటి : 14 | సంచిక : 42 | తెలంగాణ ఆంధ్రప్రదేశ్ | ఎడిటర్ : మహేష్ యాదవ్ | 10-02-2026 | పేజీలు :12 | వెల :03/-


## శ్రీలంక శుభారంభం

-20 పరుగుల తేడాతో ఐర్లాండ్‌పై గెలుపు



# ఏఐ, డ్రోన్లు, మానిటరింగ్‌తో వ్యవసాయం అభివృద్ధి: సీఎం చంద్రబాబు

**అమరావతి, ఫిబ్రవరి 9 పల్లె వెలుగు:**



సచివాలయంలో మంత్రులు, కార్యదర్శుల సమావేశం ముగిసింది. త్వరలోనే స్పీడ్ ట్రైన్ ప్రాజెక్టు సాకారమవుతుందని సీఎం చంద్రబాబు తెలిపారు. నెట్ జీరో ఎమిషన్ కాన్సెప్టుతో విద్యుత్ ఉత్పాదన జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శుల సమావేశం ముగిసింది. పది సూత్రాల్లో భాగంగా ఫార్మర్ అగ్రిటెక్, లాజిస్టిక్స్, విద్యుత్ సంస్కరణలు వంటి అంశాలపై సీఎం చర్చించారు. వివిధ అంశాలపై జిల్లా కలెక్టర్లు, అధికారులకు ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. వ్యవసాయంలో ఏఐ సాంకేతికత, విద్యుత్, విత్తన నిర్వహణ, డ్రోన్లు, యాంత్రీకరణ తదితర అంశాలపై ముఖ్యమంత్రి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వ్యవసాయ ఉత్పత్తులకు మార్కెటింగ్, మెరుగైన ధరలు లభించేందుకు ఉన్న అవకాశాలపై ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేయాలని సూచించారు.గ్లోబల్ మార్కెట్ ఉండే పంటలపై ఎక్కువ దృష్టి సారించాలని సీఎం పేర్కొన్నారు. రాయలసీమను హార్టికల్చర్ హబ్‌గా తయారు చేసేందుకు.. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు ప్రైవేట్ పెట్టుబడులపైనా దృష్టి కేంద్రీకరించాలన్నారు. ప్రస్తుతం.. రాయలసీమ నుంచే 220 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తి జరుగుతోందని, త్వరలోనే 400 మెట్రిక్ టన్నుల లక్ష్యాన్ని చేరుకుంటామన్నారు. ఇచ్ఛాపురం నుంచి నెల్లూరు వరకూ 4 లేన్ రైల్వే లైన్ వస్తోందని, స్పీడ్ ట్రైన్ ప్రాజెక్ట్ కూడా త్వరలోనే సాకారమవుతుందని చెప్పారు.

# సీఎం అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం

## –ఫలితాలే ముఖ్యమన్న డిప్యూటీ సీఎం


**అమరావతి, ఫిబ్రవరి 9 పల్లె వెలుగు:**



సీఎం చంద్రబాబు అధ్యక్షతన అమరావతిలోని సచివాలయంలో కీలక సమీక్షా సమావేశం మొదలైంది. జీఎస్డీపీ వృద్ధి రేటు, స్వర్ణాంధ్ర 2047 విజన్ లక్ష్యాల సాధన కోసం పది సూత్రాల అమలు తదితర అంశాలపై సమావేశంలో చర్చ జరుగనుంది. సీఎం చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, వివిధ శాఖల కార్యదర్శులతో కీలక సమీక్షా సమావేశం సోమవారం ప్రారంభమైంది. సీఎస్ కె.విజయానంద్ స్వాగతోపన్యాసం చేశారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. పల్లె పండగ కార్యక్రమం కింద గత ఏడాది రూ.2,500 కోట్లు మంజూరు చేస్తే, ఇప్పుడు 2.0 కింద రూ.5,700 కోట్లు, అడివితల్లి బాటకు రూ.1,005 కోట్లు, సాస్కికి రూ.2,123 కోట్లు.. మొత్తం రూ.11,328 కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు.

# ఆ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ హస్తం-హరీశ్ రావు

**ఫిబ్రవరి 9 పల్లె వెలుగు:**



తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమని హరీశ్ రావు తెలిపారు.

మెదక్, ఫిబ్రవరి 09: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి నిప్పులు చెరిగారు. సోమవారం మెదక్‌లో హరీశ్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఓటుకు నోటు కేసులో సీఎం రేవంత్ రెడ్డి జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. అందుకే ఫోరెన్సిక్ ల్యాబ్‌ను దగ్ధం చేశారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లోనే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపించారు. ఈ కేసులో జైలుకు వెళ్లకుండా ఉండేందుకే సాక్ష్యాలను మాయం చేశారంటూ తెలంగాణ సీఎంపై ఆయన మండిపడ్డారు. ఈ ఫోరెన్సిక్ ల్యాబొరేటరిలో జరిగిన ఈ ప్రమాదం ప్రమాదవశాత్తు జరిగింది కాదన్నారు. ఇది సీఎం రేవంత్ డైరెక్షన్‌లో జరిగిందంటూ ఆయన బల్లగుద్ది చెప్పారు. ఈ ప్రమాదం వెనుక సీఎం రేవంత్ రెడ్డి హస్తం ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో దొరికిపోయిన దొంగ అంటూ రేవంత్‌ని వ్యాఖ్యానించారు.

# లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు కాంగ్రెస్ మహిళా ఎంపీల లేఖ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 9 పల్లె వెలుగు:**

కాంగ్రెస్ మహిళా ఎంపీలు లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాకు లేఖ రాశారు. ప్రధాని నరేంద్ర మోదీపై దాడికి సిద్ధమయ్యారన్న ఆరోపణలను మహిళా ఎంపీలు ఆ లేఖలో తీవ్రంగా ఖండించారు. ఇంకా ఆ లేఖలో.. 'విపక్ష ఎంపీల పార్లమెంటరీ హక్కులను కాలరాస్తున్నారు. 8 మంది ఎంపీలను సస్పెండ్ చేశారు. మేము సభలో హింసకు దిగాలనుకోలేదు. ప్రధానికి విపక్షాలను ఎదుర్కొనే ధైర్యం లేదు. మేము దాడి చేస్తామని కాదు.. మాకు భయపడి లోక్‌సభకు ప్రధాని రాలేదు.



# నెహ్రూ సెక్యులరిస్టు కాదు



**పల్లె వెలుగు**

'మత జాతీయవాదం భారత్‌కి మేలు చేసేనా?' శీర్షికన ఫిబ్రవరి 7న రామచంద్ర గుహ రాసిన వ్యాసానికి ఏ మాత్రం ఇంగితజ్ఞానం ఉన్నవాడైనా మేలు చేయదనే చెబుతాడు. తన వ్యాసంలోని అంశాలను సమర్థించుకునేందుకు ఆయన ప్రథమ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూని వెనకేసుకు రావడం అభ్యంతరకరం. నెహ్రూ ఆధ్వర్యంలో ఏర్పడ్డ ప్రభుత్వంలోకి హిందూ మహాసభ ప్రతినిధిగా శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీని తీసుకున్నారు. 20వ శతాబ్దిలో హిందూ మహాసభ రాజకీయాలు అంత ప్రమాదమైతే వారికి ప్రభుత్వంలో నెహ్రూ ఎందుకు స్థానం కల్పించినట్టు? 1947 అక్టోబర్ 15న ముఖ్యమంత్రులకు నెహ్రూ రాసినట్టుగా గుహ ఉటంకించిన ఉత్తరం వేళ మంత్రివర్గంలో శ్యామప్రసాద్ సభ్యుడే. నెహ్రూది పైకి సెక్యులరిజం, లోపల మైనారిటీ సంతుష్టీకరణ విధానం. రాజ్యాంగంలో మత చట్టాలను అనుమతించినపుడే తేలిపోయింది ఆయన సెక్యులరిజం. సెక్యులరిజం అంటూనే మైనారిటీలకు ప్రత్యేక హక్కుల గురించి రాసినపుడే మన రాజ్యాంగం కుహనా లౌకిక రాజ్యాంగం అని అర్థమైంది. సెక్యులర్ దేశంలో అందరూ భారతీయులే. భారతీయులందరికీ సమాన హక్కులు ఉంటాయి. అటువంటి దేశంలో పౌరులకు ఉండే హక్కులన్నీ ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలి అని నెహ్రూ ఉత్తరం రాయడం ఆయన కుహనా లౌకికవాదానికి తార్కాణం.అయోధ్య వివాదం రాజీవ్‌గాంధీ నెత్తిన రుద్ది నెహ్రూని రక్షించే యత్నం చేశారు గుహ. ప్రధానిగా నెహ్రూ ఉన్న 1959లోనే తొలిసారి అయోధ్య మందిర వివాదం తలెత్తింది.

# ఎస్ఐఆర్ అభ్యంతరాలకు గడువు పెంపు

## ●బెంగాల్‌పై సుప్రీం ఆదేశాలు

**న్యూఢిల్లీ :** పశ్చిమ బెంగాల్‌లో ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కేసులో అభ్యంతరాలను వ్యక్తం చేయడానికి 14వ తేదీ నుండి వారం రోజుల పాటు గడువు పొడిగిస్తూ సుప్రీం కోర్టు ఆదేశాలు జారీ చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోమాల్యా బాగ్చి, జస్టిస్ ఎన్.వి.అంజారియాలతో కూడిన బెంచ్ ఈ మేరకు ఉత్తర్వులు వెలువరించింది. ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5గంటల కల్లా జిల్లా ఎన్నికల కార్యాలయాల ఎదుట విధులకు రిపోర్ట్ చేయాల్సిందిగా 8,505మంది రాష్ట్ర ప్రభుత్వ అధికారులను బెంచ్ ఆదేశించింది. ఎన్నికల కమిషన్ కావాలనుకుంటే ఇఆర్ఓలు, ఎఇఆర్ఓలుగా వారి సేవలను వినియోగించుకోవచ్చని పేర్కొంది.

# జూన్ నాటికి యుద్ధానికి తెర

## ●రష్యా-ఉక్రెయిన్ ఘర్షణపై అమెరికా ఆకాంక్ష

**పల్లె వెలుగు**

జూన్ నాటికల్లా రష్యా-ఉక్రెయిన్ ఘర్షణ ముగిసిపోవాలని అమెరికా కోరుకుంటోందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్‌స్కీ తెలిపారు. ఈ వేసవి ప్రారంభం నాటికి ఉభయపక్షాలు ఈ యుద్ధాన్ని ఆపాలని అమెరికన్లు కోరుకుంటున్నారు. ఈ టైమ్‌టేబుల్‌కు అనుగుణంగానే వారు ఆ పక్షాలపై ఒత్తిడిని పెంచే అవకాశం వుంది." అని జెలెన్‌స్కీ విలేకర్లతో వ్యాఖ్యానించారు. ఈ ప్రతిపాదిత గడువు అమెరికన్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంతో ముడిపడి వుందని ఆయన వ్యాఖ్యానించారు.

# ఆ బుక్ భయం వల్లే ప్రధాని సభకు రావడం లేదు: రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ: పల్లె వెలుగు**

మాజీ ఆర్మీ చీఫ్ నరవాణే రాసిన పుస్తకం అంశంలో భయపడడం వల్లే ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభకు రావడం లేదని రాహుల్ గాంధీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై ప్రధాని మోదీ ప్రసంగం లేకుండానే ఆ తీర్మారాన్ని సభ ఆమోదించిన విషయం తెలిసిందే. ఎంపీల వల్ల ప్రధాని ప్రాణాలకు ముప్పు ఉన్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని, ఎవరైనా మోదిని బెదిరిస్తే వారిపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని రాహుల్ గాంధీ అన్నారు. గడిచిన గురువారం కొందరు మహిళా ఎంపీలు లోక్‌సభలో ఆందోళన చేపట్టడం వల్ల ప్రధాని మోదీ తన ప్రసంగాన్ని రద్దు చేసుకున్న విషయం తెలిసిందే.



# ఆ నిధులపై లోక్‌సభలో ప్రశ్నలకు నో




**న్యూఢిల్లీ పల్లె వెలుగు**

ప్రధాన మంత్రి సహాయ నిధి (పీఎం-కేర్స్), ప్రధానమంత్రి జాతీయ సహాయ నిధి (పీఎంఎన్ ఆర్ఎఫ్), జాతీయ రక్షణ నిధి (ఎన్‌డీఎఫ్)లకు సంబంధించి లోక్‌సభలో ప్రశ్నలు అడగడం అనుమతించదగినది కాదని ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంఓ) స్పష్టం చేసింది. ఈ విషయాన్ని లోక్‌సభ సెక్రెటేరియట్‌కు తెలిపింది. ఈ మేరకు కొన్ని నిబంధనలను పేర్కొంది. పీఎంఓ నిర్ణయంపై సర్వత్రా చర్చకు దారితీస్తున్నది. ఇది అందరిలోనూ పలు అనుమానాలు కలిగిస్తున్నది. లోక్‌సభ విధి విధానాలు, నిర్వహణ నియమావళిలోని నిబంధనల ప్రకారం ఈ మూడు నిధులకు సంబంధించిన ప్రశ్నలు ఆమోదయోగ్యం కావని వివరించింది. గతనెల 30న లోక్‌సభ సెక్రెటేరియట్‌కు పీఎంఓ దీనిని తెలియజేసినట్టు ఓ ఆంగ్ల వార్త కథనం పేర్కొన్నది.కేంద్రం పేర్కొన్న నిబంధనల ప్రకారంఉ భారత ప్రభుత్వ ప్రధాన బాధ్యతకు సంబంధించినవి కాని విషయాలపై ప్రశ్నలు అడగరాదు. అలాగే ప్రభుత్వం ప్రధానంగా బాధ్యత వహించని సంస్థలు లేదా వ్యక్తుల నియంత్రణలో ఉన్న అంశాలపై ప్రశ్నలు అనుమతించ రాదు. ఈ నిబంధనల ఆధారంగా పీఎంకేర్స్, పీఎంఎన్‌ఆర్‌ఎఫ్, ఎన్‌డీఎఫ్ నిధులు ప్రభుత్వం నేరుగా నిర్వహించే నిధులు కావనీ, అందువల్ల వీటిపై పార్లమెంటు ప్రశ్నలు అనుమతించలేమని పీఎంఓ వాదించింది. ఈ మూడు నిధుల మూలధనం (కార్పస్) పూర్తిగా ప్రజల స్వచ్ఛంద విరాళాలతోనే ఏర్పడిందనీ, కేంద్ర సమీకృత నిధి నుంచి ఒక్క రూపాయి కూడా కేటాయించలేదని పీఎంఓ.. లోక్‌సభ సెక్రెటేరియట్‌కు వివరించింది.భవిష్యత్తులో ఈ నిధులకు సంబంధించి ప్రశ్నలు, జీరో అవర్ నోటీసులు, ప్రత్యేక ప్రస్తావనలు వచ్చినట్టయితేఉ ఈ నిబంధనలను అనుసరించి వాటి అనుమతిపై నిర్ణయం తీసుకోవచ్చని కూడా పీఎంఓ సూచించింది. కాగా ఈ అంశంపై సదరు ఆంగ్ల వార్త సంస్థ పీఎంఓకు ఈమెయిల్ పంపింది.

పల్లె వెలుగు



# తాగునీటి సమస్య తీరేనా




**పాణ్యం ఫిబ్రవరి 9 పల్లె వెలుగు :**
మండల కేంద్రంలోనీ మెయిన్ బజార్ 6, 9,10,11 వార్డులలో గత నాలుగు రోజుల నుండి తాగడానికి మంచినీరు దొరక్క ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.వేసవి కాలం ప్రారంభం కాకముందే తాగునీటి సమస్య తీవ్రమైంది. మంచినీటి కోసం ఈ వార్డు ప్రాంత ప్రజలు అల్లాడిపోతున్నారు. ఫిబ్రవరి నెలలోనే నీటి సమస్యలు ఈ విధంగా తలెత్తితే ఇక వేసవి కాలం వస్తే తాగునీటికి ఇంకెంత సమస్య ఉంటుందో అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.వార్డు ప్రాంత ప్రజలు ఇచ్చిన సమాచారం ప్రకారం గ్రామానికి మంచి నీరు సరఫరా చేసే బోరుబావి బూడిపోవటంతో గత 5 రోజులుగా నీళ్ల కొరతతో తీవ్ర ఇబ్బంది పడుతున్నామన్నారు.దీంతో చేతి పంపులు,ఆరోఓ ప్లాంట్స్ వద్దా వేరు చేయబడిన వృధా నీరు, బయట ఉన్న బోర్ల వద్ద నుంచి నీరు తెచ్చుకుంటున్నామని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.దాహార్తి తీర్చండి సారూ అంటూ విన్న వించుకుంటున్న పట్టించుకునే నాధుడే కరువు అయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా గ్రామపంచాయతీ అధికారులు స్పందించి త్వరగా పరిష్కారం చేసి నీటి సరఫరా చేయాలని అక్కడి వార్డు ప్రజలు కోరుతున్నారు. తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం : ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి వెంకటేష్. మండల కేంద్రంలోని 6,9,10,11 వార్డులలో ఐదు రోజులుగా తాగేందుకు నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్న మాట వాస్తవమే.బోరుబావి బూడిపోవటంతో ఈ సమస్య తలెత్తింది,రానున్న 24 గంటల్లో తాగునీటి సమస్యను పూర్తి స్థాయిలో పరిష్కరించి వార్డుల ప్రజలకు నీళ్లు అందిస్తామని అన్నారు.

# అడిషనల్ ఎస్పీ జావళికి కృతజ్ఞతలు

**-నాకు ప్రాణహాని ఉంది-జర్నలిస్ట్ అంజి వాఖ్యలు**



**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 9 :**
జిల్లా అడిషనల్ ఎస్పీ జావలి ఆదేశాల మేరకే తనపై దాడి చేసిన బండి ఆత్మకూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాగ కృష్ణారెడ్డి పై పోలీసులు కేసు నమోదు చేశారని, బాధితుడు ఏపీ టుడే జర్నలిస్టు ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణములో మీడియా ప్రతినిధులతో ఆంజనేయులు మాట్లాడుతూ ఈ విషయంలో సహకరించిన అడిషనల్ ఎస్పీ జావలి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని చెప్పారు. తనపై దాడి చేసిన వ్యక్తుల ద్వారా తనకు ప్రాణహాని ఉందని భవిష్యత్తులో తనకు ఏది జరిగినా వారే బాధ్యులని అంజి ఆరోపించారు. ఈ విషయంపై ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని అంజి విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో సహకరించిన సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా వారికి సిపిఐ సిపిఎం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

# సమస్యలు తెలుసుకుని-పరిష్కారానికి హామీ ఇచ్చి

**బొబ్బిలి రూరల్, ఫిబ్రవరి 9 :**
మండలంలోని కృపావలస, దీవెనవలస, రామన్నవలస, మోసాయివలస, చిన అక్కేన వలస గిరిజన గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే బేబీనాయన పర్యటించారు. ఆయనతో పాటు నియోజకవర్గ జనసేన ఇన్‌చార్జి గిరడ అప్పల స్వామి ఉన్నారు. ఇటీవల తమకు ప్రభుత్వం మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరుతూ గిరిజనులు వినూత్నంగా తెలిపిన విషయం తెలిసిందే. తమ సమస్యలు పరిష్కరించాలని డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌కు వారు అభ్యర్థిం చారు. దాంతో ఎమ్మెల్యే, జనసేన ఇన్‌చార్జి అక్కడ గిరిజనులతో మాట్లాడారు. వారి సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. తొధికారులతో మాట్లాడి తక్షణమే ఆ ప్రాంతాన్ని సర్వే చేసి రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ఆదేశిం చారు. ప్రస్తుతానికి సొంత నిధులతో సోలార్ పవర్ ద్వారా విద్యుత్ సౌకర్యం కల్పిస్తామ న్నారు. బోరు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చా రు. అలాగే ఐసీడీఎస్ అధికారులతో మాట్లాడి గిరిజన పిల్లలకు అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పౌష్టికాహారం అందజేతకు చర్యలు చేపడతామన్నారు. ఇక్కడి ఐదు గ్రామాల్లోని గిరిజనులు మక్కువ, సాలూరు మండలాల నుంచి వలస వచ్చి ఇక్కడ స్థిరపడినట్టు గుర్తించి, విలీనం చేసేందుకు గల అవ కాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశిం చారు. అసెంబ్లీ సమావేశాల్లో ఈ సమ స్యను ప్రస్తావించి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లే ప్రయత్నం చేస్తానన్నారు.

# వైఫల్యాలను ప్రశ్నిస్తే దాడులా

**-ఎస్ డి పి ఐ అధ్యక్షులు ఆరిఫ్ హుసేన్**

**బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 9 :**
ప్రభుత్వ వైఫల్యాలను గురించి ప్రశ్నిస్తే దాడులు చేస్తారా అంటూ శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా ( ఎస్ డి పి ఐ) అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్ ఆరోపించారు. సోమవారం బండి ఆత్మకూరులో ఎలక్ట్రానిక్ మీడియా, ప్రింట్ మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. జరిగిన సంఘటనపై శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఏమాత్రం స్పందించకపోవడం బాధాకరమైన విషయమని అన్నారు. సంత జుటూరు గ్రామంలోని పరుమటూర్ రైతు సేవ సహకార సంఘంలో యూరియా సక్రమంగా అందడం లేదని పలువురు రైతుల అందించిన సమాచారం మేరకు ఏపీ టుడే ఛానల్ లో ఆంజనేయులు వార్తా ప్రచురించడం జరిగిందని అన్నారు. ఈ విషయంపై కేంద్ర సహకార బ్యాంకుకు చెందిన ఇద్దరు అధికారులు సొసైటీకి విచారణ నిమిత్తమే వస్తున్నారని బ్యాంకు డైరెక్టర్ ఇస్మాయిల్ ఆంజనేయులుకు ఫోన్ చేసి చెప్పారని, దీనితో ఆయన అక్కడకు వెళ్లడం జరిగిందని అన్నారు.ఆంజనేయులు బ్యాంకు కు వెళ్ళగా అక్కడే ఉన్న టిడిపి కన్వీనర్ ముమ్మడి నాగ కృష్ణారెడ్డి ఆంజనేయులు చూసి ఆగ్రహం వ్యక్తం చేస్తూ నా నా రకాలుగా దుర్భాషలాడి అతనిపై దాడి చేసి కన్నుపై గుద్దడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజా సమస్యలను ప్రశ్నించినందుకు జర్నలిస్టుపై దాడి చేయడం అత్యంత దుర్మార్గకరమని అన్నారు. మీడియా స్వేచ్ఛపై దాడి అంటే ప్రజాస్వామ్యం పై దాడి చేసినట్లేనని పేర్కొన్నారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆంజనేయులు ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు



చేసి, తిరిగి అతడి పైనే కౌంటర్ కేసును దాఖలు చేయడం సహించ రానిదని అన్నారు. బాధితుడు పై నమోదు చేసిన కౌంటర్ కేసులు వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సోషల్ డెమొక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీశైలం అసెంబ్లీ కార్యదర్శి తౌ సిఫ్, కమిటీ సభ్యులు ఇమ్మాన్,జులుల్లాహ్, ఇంతియాజ్ సోహెల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధిపై ప్రభుత్వాల ఉక్కుపాదం-చట్టాన్ని ఖూనీ చేస్తే ఊరుకోం

**-సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగనాయుడు హెచ్చరిక.**

**పల్లె వెలుగు నంద్యాల రూరల్.**
పేదవాడి సొంత గడ్డపై పని హక్కును కల్పిస్తున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కుట్ర పన్నుతున్నాయని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నంద్యాల ఎంపీడీఓ కార్యాలయం వద్ద సీపీఐ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం, ఏపీ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో భారీ నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జి. హరినాథ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సీపీఐ జిల్లా కార్యదర్శిఎన్ రంగ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉపాధి హామీ బడ్జెట్‌ను అమాంతం తగ్గించి, పథకానికి తూట్లు పొడుస్తోందని విమర్శించారు. తాజాగా తెరపైకి తెచ్చిన వి.బి.జి. రామ్ పథకం కేవలం కూలీల సంఖ్యను తగ్గించేందుకేనని, దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 18 లక్షల జాబ్ కార్డులను అన్యాయంగా రద్దు చేస్తుంటే, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నోరు



మెదపకపోవడం అమానుషమన్నారు. ప్రముఖ ఆర్థికవేత్తలు అమర్త్యాసేన్, రఘురామ్ రాజన్ వంటి వారే ఈ పథకం పేదల శ్రీరామరక్ష అని కొనియాడినా, పాలకులు మాత్రం ఖర్చు భారమనే నెపంతో పథకాన్ని అటకెక్కించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.
ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు. పి మురలీధర్. మహిళా సమాఖ్య నేత జి. లక్ష్మీదేవి. సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎండ తీవ్రత దృష్ట్యా రెండు పూటల పని విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, పాత పద్ధతిలోనే పని కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రోజువారీ కూలీని 800 రూపాయలకు పెంచాలని, ఏడాదికి కనీసం 200 రోజుల పని కల్పించాలని కోరారు. పని ప్రదేశంలో మంచినీరు, మజ్జిగ, టెంట్ సౌకర్యం కల్పించడంతో పాటు గడ్డపారల పదునుకు,



రవాణా ఖర్చులకు అదనపు భత్యం చెల్లించాలని డిమాండ్ చేశారు. పని అడిగిన 15 రోజుల్లో పని కల్పించకపోతే చట్టప్రకారం నిరుద్యోగ భృతి చెల్లించి తీరాలని స్పష్టం చేశారు. భూస్వాములు, పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తూ పేద ప్రజల పొట్ట కొడితే సహించేది లేదని, అవసరమైతే ఉద్యమాన్ని రాష్ట్రవ్యాప్తం చేస్తామని నాయకులు హెచ్చరించారు. అనంతరం తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఈఓఆర్‌డి శివ నాగజ్యోతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి., డి. శ్రీనివాసులు, సిపిఐ నాయకులు. సూర్యనారాయణ.మా భాష. రాజశేఖర్. అహమ్మద్ భాష. రైతు సంఘం నాయకులు. అబ్రహం.ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకురాలు. సుశీలమ్మ.మున్ని. పద్మజ. సరస్వతి.పెద్ద సంఖ్యలో ఉపాధి కూలీలు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నంద్యాలలో ఘనంగా హజ్ యాత్రికుల వ్యాక్సినేషన్ మరియు మెడికల్ స్క్రీనింగ్ క్యాంప్







**-ముఖ్యఅతిథిగా పాల్గొన్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్**

**ప ల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల పట్టణంలోని నేషనల్ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో సోమవారం హజ్-2026 యాత్రికుల కోసం ప్రత్యేక వైద్య పరీక్షలు మరియు వ్యాక్సినేషన్ క్యాంప్ నిర్వహించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హజ్ కమిటీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి హజ్ సొసైటీ జిల్లా అధ్యక్షులు మరియు నేషనల్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎస్. ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నంద్యాల జిల్లా టీడీపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరై, యాత్రికులకు ఉద్దేశించిన వ్యాక్సినేషన్ ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికులను ఉద్దేశించి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ హజ్ యాత్ర అనేది జీవితంలో ఒక పవిత్రమైన ఘట్టమని, యాత్రికులందరూ సౌదీ అరేబియాలో అత్యంత క్రమశిక్షణతో మరియు ఆరోగ్యంగా యాత్రను పూర్తి చేయాలని ఆయన కోరారు. అంతర్జాతీయ ఆరోగ్య నిబంధనల ప్రకారం వ్యాక్సినేషన్ తీసుకోవడం తప్పనిసరి అని, ఇది యాత్రికుల రక్షణ కోసమేనని ఆయన వివరించారు. ఈ దిశగా హజ్ కమిటీ చేస్తున్న కృషిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమానికి కట్టుబడి ఉందని, హజ్ యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా విమాన ప్రయాణం నుంచి బస వరకు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నామని తెలిపారు.
పవిత్రమైన మక్కా, మదీనా సందర్శన సమయంలో దేశం సుభిక్షంగా ఉండాలని, నంద్యాల జిల్లా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేకంగా ప్రార్థించాలని ఆయన యాత్రికులను కోరారు. ఈ సందర్భంగా యాత్రికులను ఉద్దేశించి డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ హజ్ యాత్రకు వెళ్లే అల్లాహ్ అతిథులకు సేవ చేయడం తమ విద్యాసంస్థలకు మరియు హజ్ సొసైటీకి దక్కిన గొప్ప గౌరవంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. నంద్యాల జిల్లా నుండి వెళ్లే ప్రతి యాత్రికుడికి అప్లికేషన్ ప్రక్రియ నుండి యాత్ర ముగిసి తిరిగి వచ్చే వరకు జిల్లా హజ్ సొసైటీ అన్ని విధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. యాత్రలో వాతావరణ మార్పులను తట్టుకోవడానికి మరియు అంతర్జాతీయ నిబంధనల ప్రకారం ప్రతీ యాత్రికుడు తప్పనిసరిగా వ్యాక్సిన్ తీసుకోవాలని, ఆరోగ్య నియమాలను పాటించాలని ఆయన సూచించారు. ఈ క్యాంప్ విజయవంతం కావడానికి సహకరించిన ఆంధ్రప్రదేశ్ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులకు, వ్యాక్సినేషన్ సిబ్బందికి మరియు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎన్ఎండి ఫిరోజ్ గారికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ స్టేట్ హజ్ కమిటీ సభ్యులు సూరి మన్సూర్ అలీ ఖాన్, హజ్ కమిటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ షేక్ మహమ్మద్ గౌస్ పీర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఆర్. వెంకటరమణ, జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ సి. సుదర్శన్ బాబు, ప్రసన్న లక్ష్మి, నేషనల్ కాలేజీల సెక్రటరి రఫీ అహ్మద్, మౌలానా అబ్దుల్ హాదీ, మౌలానా మహబూబ్ బాషా, హాఫిజ్ షరీఫ్, షబ్బీర్, రఫీ మరియు హజ్ కమిటీ ప్రతినిధులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజా అర్జీలను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి





-పిజిఆర్ఎస్ కు 278 దరఖాస్తులు.

-జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమా మహేశ్వరి, సంబంధిత శాఖ అధికారులు పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి రామునాయక్ మాట్లాడుతూ....ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజల నుండి స్వీకరించిన దరఖాస్తులను నిర్ణీత గడువులోగా బియాండ్ ఎస్ఎల్ఏ వెళ్లకుండా పరిష్కరించాలన్నారు. అర్జీదారుడు ఇచ్చిన ప్రతి ఒక్క అర్జీని క్షుణ్ణంగా చదివి సంబంధిత శాఖ అధికారులుకు కేటాయించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పరిష్కరించిన అర్జీల పట్ల అర్జీదారుడి సంతృప్తి స్థాయిని కూడా తెలుసుకోవడం జరుగుతోందన్నారు. అదే విధంగా రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వాటిని క్షేత్ర స్థాయిలో పరిశీలించి పరిష్కరించడం జరుగుతోందన్నారు. పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు. ఆళ్లగడ్డ మండలం, పి.చింతకుంట గ్రామానికి చెందిన బి.సాలమ్మ తన భర్త చనిపోయాడని ఆర్థిక చేయూత కోసం తనకు వితంతు పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. బేతంచెర్ల మండలానికి చెందిన వై.లక్ష్మి తనకు బేతంచెర్ల నగర పంచాయతీలోని టిడ్కో గృహాల్లో జి-52 ప్లాట్ ను కేటాయించడం జరిగిందని, కానీ సదరు ప్లాట్ ఎక్కడ ఉందో ఇంత వరకూ చూపలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు దరఖాస్తు అందజేశారు. బండి ఆత్మకూరు మండలం, ఎర్నపాడు గ్రామానికి చెందిన సి. రాఘవేంద్ర రెడ్డి తనకు ఇంతవరకు మినీ గోకులంకు సంబంధించిన నగదు జమ కాలేదని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిఆర్ఓకు అర్జీ సమర్పించారు. ఇంకా ఈ కార్యక్రమంలో 278 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా రెవెన్యూ అధికారికి అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వెట్టి చాకిరి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి. వెట్టి చాకిరి రహిత జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో ప్రజా పరిష్కార వేదిక కార్యక్రమం అనంతరం వెట్టి చాకిరి చట్టం 1976 రద్దు చేసి 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా అందుకు సంబంధించిన కరపత్రాల పోస్టర్లను డిఆర్ఓ ఆవిష్కరించారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఉమామహేశ్వరి, జిల్లా కన్వీనర్ కరీముల్లా, కో కన్వీనర్లు ఫిలిక్స్, అక్బర్ భాష, న్యాయ సలహాదారులు సయ్యద్ అమీర్ భాష తదితరులు పాల్గొన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి డి.రామునాయక్ మాట్లాడుతూ వెట్టి చాకిరి అనేది ఒక రకమైన బలవంతపు శ్రమ అని, దీనిలో ప్రజలు అప్పు తీర్చడానికి పని చేయవలసి వస్తుందన్నారు. ఇవి ప్రజలను దోపిడీ, పేదరికం మరియు నియంత్రణ అనే వలయాలలో చిక్కుకునేలా చేయడం జరుగుతోందన్నారు. వెట్టి చాకిరి, వ్యక్తుల స్వేచ్ఛను మరియు గౌరవాన్ని హరిస్తుందన్నారు. వెట్టి చాకిరిని పూర్తి స్థాయిలో కట్టడి చేయడానికి 1976లోనే దేశవ్యాప్తంగా వెట్టి చాకిరిని వ్యవస్థ నిర్మూలన చట్టం రద్దు చేసిందన్నారు. అప్పు తీర్చడానికి ఎవరినీ బలవంతంగా పని చేయమని ఒత్తిడి చేయించకూడదన్నారు. వెట్టి చాకిరి నేరాలు శిక్షార్హమైనవి, పోలీసు వారు ముందస్తు అనుమతి లేకుండానే కేసు నమోదు చేసి దర్యాప్తు చేసే అవకాశం ఉంటుందన్నారు. ఎవరైనా వెట్టి చాకిరిలో చిక్కుకుని ఉన్నారని మీరు అనుమానిస్తే, వెంటనే బాధ్యతాయుతంగా రెవెన్యూ డివిజనల్ అధికారి, మండల రెవెన్యూ అధికారి, జిల్లా మేజిస్ట్రేట్ లేదా కార్మిక శాఖ అధికారికి నివేదించాలన్నారు. అదే విధంగా ఇటువంటి పరిస్థితిని మార్చి అవగాహన పెంచి, ఇటువంటి నేరాలను పూర్తిగా నిర్మూలించడమే ప్రధాన లక్ష్యం అన్నారు. అందుకు వెట్టి చాకిరి కార్మికులను గుర్తించి తగిన చర్యలు తీసుకొని వారికి పునరావాసం కల్పించి, ప్రతీ వెట్టి చాకిరి కార్మికుడిని రక్షించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

# జర్నలిస్టుల నిరసన సెగలు







బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 9:

ఏపీ టుడే జర్నలిస్ట్ ఆంజనేయులుపై జరిగిన దాడిని నిరసిస్తూ సోమవారంలో జర్నలిస్టుల తో పాటు వివిధ ప్రజా సంఘాలకు చెందిన నాయకులు వహించిన నిరసనలు సెగ పుట్టించాయి. బాధితుడు ఆంజనేయులు తో పాటు పాత్రికేయ మిత్రులు కొండయ్య,నాగరాజు, వెంకటసుబ్బన్న, చంద్రబాబు, గిరి, మహబూబ్ బాషా, అలీ, రామరాజు,సుబ్బయ్య లతోపాటు సిపిఐ సిపిఎం పార్టీకి చెందిన నాయకులు రత్నమయ్య, రామచంద్రుడు, డేవిడ్,రాజు లతోపాటు సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ ఇండియా శ్రీశైలం అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు ఆరిఫ్ హుస్సేన్,కార్యదర్శి తౌషిప్, ఇమ్మాన్, ఫజులుల్లాహ్, ఇంతియాజ్ ల తో పాటు, వివిధ వివిధ ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించిన పాత్రికేయులు కూడా ఈ నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. పాత్రికేయులపై దాడి చేయడం సిగ్గు సిగ్గు అంటూ నినదించారు జర్నలిస్టులు ఐక్యత అంటూ నినాదాలు చేశారు. స్థానిక బస్టాండ్ నుండి తాసిల్దార్ కార్యాలయం వరకు ర్యాలీని చేపట్టి అనంతరం తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో పలు సంఘాలకు చెందిన నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టు ఆంజనేయులు పట్ల జరిగిన దాడిని ముక్తకంఠంతో ఖండించారు నిజాన్ని నిర్భయంగా రాసే వ్యక్తులపై మీరే దాడులు చేసి అక్రమంగా కౌంటర్ కేసులు నమోదు చేయడం దారుణమని పేర్కొన్నారు అధికార పార్టీలో ఉన్న కొందరు కార్యకర్తలను నాయకులు అదుపులో పెట్టుకోవాలని సూచించారు. జర్నలిస్టుపై దాడి చేసిన తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముమ్మడి నాగ కృష్ణారెడ్డిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు ఆధిపత్యం కోసం పత్రికల నోర్లు మూయించాలన్న ఉద్దేశంతో దాడులు చేస్తే భవిష్యత్తులో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. బాధితుడు పై నమోదు చేసిన కౌంటర్ కేసును వెంటనే ఎత్తివేయాలని ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ పద్మావతమ్మకు వినతిపత్రం సమర్పించి కౌంటర్ కేసు విషయంలో చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్ట్ సోదరులు ప్రజాసంఘాల నాయకులు ఇచ్చిన వినతిపత్రాన్ని జిల్లా కలెక్టర్ కు పంపడం జరుగుతుందని తాసిల్దార్ వారికి హామీ ఇచ్చారు.

# రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు ఎంపికైన నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడాకారిని





నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 (పల్లె వెలుగు):

ఈనెల 8 వ తేదీన నంద్యాల పట్టణంలోని శ్రీ రామకృష్ణ డిగ్రీ కాలేజ్ ఆవరణలోని శ్రీ స్వామి వివేకానంద ఆడిటోరియంలో జరిగినటువంటి నంద్యాల జిల్లా స్థాయి చదరంగ పోటీలలో నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ క్రీడాకారిని ఏ లక్ష్మీ గీతిక పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి జిల్లాలో మూడవ స్థానం సాధించి రాష్ట్రస్థాయికి ఎంపికైనది ఈ పోటీలు నంద్యాల డిస్టిక్ చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగినవి త్వరలో జరగబోవు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటుందని నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ నెరవాటి రోహిత్ ఛైర్మెన్ ఆనందగుప్తా ప్రిన్సిపాల్ మొమీన్ ఫరాయతుల్లా ఏ లక్ష్మీ గీతికను అభినందించారు.

## అధికార దౌర్జన్యంతో వంద ఎకరాల ప్రభుత్వ భూమిని అనుభవిస్తున్న వారిపై విచారణ జరపాలి

ప్రజా పరిష్కార వేదికలో సిపిఐ ఫిర్యాదు

సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు




పల్లె వెలుగు నంద్యాల రూరల్.

నంద్యాల జిల్లా సంజామల మండలం లోని పేరు సోముల, ఎస్ దత్తపురం గ్రామాలకు చెందిన సుమారు వంద ఎకరాల ప్రభుత్వ భూమిని గత సంవత్సరాల నుండి ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు అలాగే దాయాదుల పేర్ల మీద ఒకే వ్యక్తి స్వాధీనం చేసుకుని అనుభవిస్తున్నారని అందువల్ల ఆ వ్యక్తిపై మరియు కుటుంబాల సభ్యులపై చొరవ తీసుకుని విచారణ జరపాలని, అలాగే వారికి ఇచ్చిన పట్టాలను రద్దుచేసి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా కార్యదర్శిఎన్. రంగనాయుడు సహాయ కార్యదర్శిఎస్. బాబా ఫక్రుద్దీన్ లు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పై సమస్యపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దూదేకుల. చిన్న బాబు అనే వ్యక్తి రెండు గ్రామాలకు చెందిన వంద ఎకరాల ప్రభుత్వ భూమిని అధికారం అడ్డం పెట్టుకుని అనుభవించడం "నేరా రహిత" తప్పిదమన్నారు. అసైన్మెంట్ కమిటీలో పేర్లు పెట్టుకుని అడిగిన వారిపై దౌర్జన్యం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా కోనేరు రంగారావు భూ కమిషన్ ప్రకారం భూమిలేని నిరుపేద కుటుంబాలకు రెండున్నర ఎకరాల భూమిని ఇవ్వాలని స్పష్టంగా తెలియజేస్తుందన్నారు. ప్రధానంగా మండలంలోని పేరు సోముల, ఎస్.దత్తపురం గ్రామలలోని"ఖాతా నంబర్లు"222,305,311,221,126,219 371,1373,1378,1379,1461,1042,2052 నంబర్లకు సంబంధించిన పట్టాలను రద్దు చేయాలని అలాగే అర్హులైన భూమిలేని నిరుపేదలకు పంపిణీ చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ భూమిని ఆక్రమించి స్వాధీన పరుచుకున్న వ్యక్తిపై న్యాయ విచారణ జరిపి అధికారులు ప్రభుత్వ భూమిని స్వాధీన పరుచుకోవాలని వారు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి సభ్యులు కే భాస్కర్. సంజామల రైతు సంఘం నాయకులు అబ్రహం.రాజశేఖర్. సిపిఐ కొలిమిగుండ్ల మండల కార్యదర్శి సూర్యనారాయణ. సిరివల్ల మండల కార్యదర్శి మధు. తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించబడిన మదీనతుల్ ఉలూం మక్తబ్" యొక్క వార్షిక సదస్సు



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.

నంద్యాల పట్టణంలోని స్థానిక సలీంనగర్ లోని "సుభాన్ మస్జిద్" నందు గత పది సంవత్సరాల నుండి నిర్వహించబడుతున్న "మదీనతుల్ ఉలూం మక్తబ్"లి యొక్క వార్షిక సదస్సు అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రహంతుల్లా ఖాన్ ( మక్తబ్ ప్రధానోపాధ్యాయులు) వ్యాఖ్యాతగా వ్యవహరించారు.ముఫ్తీ ఫరూక్,ముఫ్తి అయ్యుబ్ సాహబ్, మోలాన రహంతుల్లా, మొలానా రిఫియుద్దీన్, సలీంనగర్ పీస్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సమీఉల్లా, సెక్రెటరీ నూర్, ఎస్ ఎండి అబులైస్,మౌలానా లతీఫ్, మోలాన అబ్దుల్ రెహ్మాన్, మోలాన అలీషా, కార్పెంటర్ మౌలాలి,జమాత్ అమీర్ ఖలీల్, రాహిల్, పైలట్ మహబూబ్ పీరాన్, తదితరులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో "మక్తబ్" లో చదువుకున్న సుమారు 130 మంది విద్యార్థినీ విద్యార్థులు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా "మక్తబ్" ఉపాధ్యాయులు మౌలానా రిజ్వాన్, హఫీజ్ అబ్దుల్ జలీల్, సయ్యద్ అజ్మతుల్లా, రహమ్తుల్లా ఖాన్, అబ్దుల్ మతిన్ లను సలీం నగర్ పీస్ ఫౌండేషన్ కమిటీ వారు శాలువాలతోను మొమెంటులతో మిఠాయిలతో ఘనంగా సత్కరించారు. ఈ మక్తబ్ ను స్థాపించి దాని అభివృద్ధికి కృషి చేసిన మహరూమ్ హఫీజ్ అబ్దుల్ హకీం సేవలను గుర్తు చేసుకొని వారి కుమారులు ఎస్ అబ్దుల్ మతీన్ ని సన్మానించారు. విద్యార్థినీ విద్యార్థులు తమకు బోధించిన మస్నూన్ దువాలను, ముహమ్మద్ సొల్లెల్లాహు అలై హి వసల్లం నీ శ్లాఘిస్తూ నాతే షరీఫ్ లు, కురాన్ ఆయాత్ లను వినిపించారు. మక్తబ్ లోని విద్యార్థినీ విద్యార్థులు, వారు రెగ్యులర్ పాఠశాలలలో చదువుతూ, వారి లీజర్ టైం లో మక్తబ్ కు వచ్చి ఇలా ఇస్లామిక్ సాంప్రదాయాలను, సంస్కృతిని కాపాడుకుంటూ నైతికంగా మంచి పౌరులుగా ఎదగడాన్ని పెద్దలందరూ మెచ్చు కొన్నారు. పెద్దలందరికీ మిఠాయిలు పంచబడ్డాయి, ప్రతిభ చూపిన విద్యార్థిని విద్యార్థులకు ప్రైజ్ లు,పిల్లలందరికీ స్టీల్ టిఫిన్ బాక్స్ లు గిఫ్టుగా ఇవ్వబడ్డాయి.

పల్లె వెలుగు

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

మంగళవారం 10-02-2026


## ఉపాధి కూలీల పొట్ట కొట్టే 'విబిజి-రామ్-జీ' చట్టాన్ని రద్దు చేయాలి: సిపిఐ డిమాండ్



పల్లెవెలుగు-ప్యాపిలి

-ఎంపీడీవో కు వినతిపత్రం అందిస్తున్న సిపిఐ నాయకులు

గ్రామీణ పేదల బతుకులకు ఆసరాగా ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కొత్త చట్టం 'విబిజి-రామ్-జీ' వెంటనే రద్దు చేయాలని సిపిఐ నాయకులు మహేష్,వెంకటేష్ డిమాండ్ చేశారు. సోమవారం ప్యాపిలి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద సిపిఐ పట్టణ కార్యదర్శి వెంకటేష్ అధ్యక్షతన భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసులు, ఏపీఓ శ్రీవిద్యలకు వినతిపత్రం అందజేశారు.(ఈ నిరసనను ఉద్దేశించి సిపిఐ మండల కార్యదర్శి మహేష్ మాట్లాడుతూ, 2004లో వామపక్షాల మద్దతుతో యూపీఏ ప్రభుత్వం తెచ్చిన ఉపాధి హామీ చట్టం గ్రామీణ పేదల వలసలను అడ్డుకోవడంలో కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. కానీ, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఆ చట్టం పేరు మార్చి, నిబంధనలను కఠినతరం చేస్తూ పేదలను మళ్లీ బానిసత్వంలోకి నెట్టేలా కొత్త విధానాలను తెచ్చిందని విమర్శించారు. పాత చట్టంలో కేంద్రం 90% నిధులు భరిస్తే, కొత్త చట్టం ప్రకారం రాష్ట్రాలు 40% భరించాల్సి ఉంటుంది. దీనివల్ల రాష్ట్రాలపై భారం పెరిగి పథకం కుంటుపడే ప్రమాదం ఉంది. ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలనే నిబంధనను ఎత్తివేసి, కేవలం కేంద్రం నోటిఫై చేసిన ప్రాంతాల్లోనే పనులు కల్పిస్తామనడం అన్యాయమని మండిపడ్డారు. రాష్ట్రాలు కోరినంత నిధులు ఇచ్చే పాత పద్ధతికి స్వస్తి పలికి, కేంద్రమే నిధుల కేటాయింపును నియంత్రించడం వల్ల ఉపాధి కూలీలకు నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కొత్త బిల్లుకు వ్యతిరేకంగా మేధావులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు శ్రీనివాసులు, హమాలీ సంఘం నాయకులు రమేష్, రాము, రాఘవేంద్ర, రాజేష్, నాగన్న, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మూగజీవాల పట్ల మమకారం: 12 ఏళ్లుగా చీమలకు 'అన్నదాత'గా సుంకయ్య!

-చీమల ఆకలి తీరుస్తున్న అభినవ దానకర్ణ సుంకయ్య

-రోజుకో కిలో రవ్వ, చక్కెర వేల సంఖ్యలో చీమల ఆకలి తీరుస్తున్న వైనం



పల్లెవెలుగు-ప్యాపిలి

నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనిషి తోటి మనిషినే పట్టించుకోని పరిస్థితులు ఉన్నాయి. కానీ, తన చుట్టూ ఉన్న అతి చిన్న జీవుల ఆకలిని గుర్తిస్తూ, గత పుష్కర కాలంగా ఒక వ్యక్తి చేస్తున్న సేవ అందరినీ ఆశ్చర్యానికి గురి చేస్తోంది. ఆయనే సుంకయ్య. నిరంతరాయంగా 12 ఏళ్ల ప్రస్థానం సుంకయ్య గత 12 సంవత్సరాల నుంచి ఒక క్రమశిక్షణతో కూడిన యజ్ఞంలా ఈ సేవను కొనసాగిస్తున్నారు. ఎండైనా, వానైనా ఒక్క రోజు కూడా విరామం ఇవ్వకుండా చీమలకు ఆహారాన్ని అందించడం ఆయన దినచర్యలో భాగమైపోయింది. చక్కెర, ఉప్మా రవ్వతో 'దాన' చీమలు ఎక్కడ ఉన్నా వెతుక్కుంటూ వెళ్లి, వాటి పుట్టల వద్ద,అవి సంచరించే మార్గాల్లో చక్కెర మరియు ఉప్మా రవ్వను కలిపి దానగా వేస్తారు. ఉప్మా రవ్వ చీమలకు మంచి ఆహారంగా ఉపయోగపడుతుంది. చక్కెర మిశ్రమం వల్ల చీమలు త్వరగా ఆకర్షితమై ఆహారాన్ని సేకరించుకుంటాయి. "భగవంతుడు సృష్టించిన ప్రతి జీవికి జీవించే హక్కు ఉంది. చిన్న జీవులకు ఆహారం పెట్టడం వల్ల మనసుకి ఎంతో ప్రశాంతత లభిస్తుంది. అవి పెట్టే దీవెనలే నన్ను ఆరోగ్యంగా ఉంచుతున్నాయి... సుంకయ్య సమాజానికి స్ఫూర్తి సుంకయ్య చేస్తున్న ఈ పని చూసి స్థానికులు ఆయన్ను 'చీమల అన్నదాత'గా పిలుచుకుంటున్నారు. ఆర్భాటాలు, ప్రచారాలకు పోకుండా నిశ్శబ్దంగా ఆయన చేస్తున్న ఈ సేవ, ప్రకృతి పట్ల ప్రేమను కలిగి ఉండాలని చాటిచెబుతోంది. రాబోయే తరాలకు ఆయన ఒక గొప్ప స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

## చిన్న జట్లు..పెద్ద టీంలకు గట్టి పోటీ



పల్లెవెలుగు

క్రికెట్ ఆట అనగానే ఓ పది దేశాల జట్లలకు కేరాఫ్ అడ్రస్. ఆ ఆటలో బెస్ట్ టీంలుగా భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, వెస్టిండీస్, పాకిస్థాన్, శ్రీలంక దేశాల పేర్లు ఇప్పటికి ఎప్పటికీ మారుమోగుతాయి. దానికి కారణం అంతగా క్రికెట్‌లో ఆయా దేశాలు రాటుదేలాయి. అంతేకాకుండా ఆ దేశాల పేర్లు జనాల నోట్లోనే కాదు..గూగుల్ లో సోదించిన ఆది కూడా ఆయా దేశాల జట్లనే క్రికెట్ ఆటలో నెంబర్ అని చెప్పుతుంది.

## రెవెన్యూ క్లినిక్స్ ద్వారా 164 అర్జీలు స్వీకరణ

-జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్.







పల్లె వెలుగు నంద్యాల.

భూసమస్యల నాణ్యతతో పరిష్కరించేందుకు రెవెన్యూ క్లినిక్స్ ఏర్పాటు చేయడం జరిగిందని వాటి ద్వారా 164 అర్జీలు స్వీకరించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణంలో నిర్వహించిన రెవెన్యూ క్లినిక్స్ ద్వారా భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులను ప్రజల నుండి స్వీకరించారన్నారు.ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి డి.రాము నాయక్ మాట్లాడుతూ భూ సమస్యలను పరిష్కార నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం రెవెన్యూ క్లినిక్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. వీటి ద్వారా భూ సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే అవకాశం ఉంటుందన్నారు. రెవెన్యూ క్లినిక్స్ ద్వారా మొత్తం 164 అర్జీలు స్వీకరించగా, అందులో రెవెన్యూ, గ్రామ, వార్డు సచివాలయ సేవలకు సంబంధించినవి-5, అడంగల్ సవరణలకు సంబంధించినవి-29, చుక్కల భూముల క్రమబద్ధీకరణ, 22-ఎ భూములకు సంబంధించినవి-16, అసైన్డ్ భూములు, భూఆక్రమణలకు సంబంధించినవి-35, రెవెన్యూ కోర్టు విచారణలు, ఆర్ఓఆర్‌కు సంబంధించినవి-28, సర్వే, రీ-సర్వేకు సంబంధించినవి-42, దేవాదాయ, వక్ఫ్ భూములకు సంబంధించినవి-9 దరఖాస్తులు వచ్చాయన్నారు. స్వీకరించిన అన్ని సమస్యలను ప్రత్యేక శ్రద్ధతో త్వరితగతిన పరిష్కరిస్తామని డిఆర్ఓ తెలిపారు.

## జాతీయస్థాయి చిత్రకళా పోటీలు, ప్రదర్శనలో మెరిసిన ఆదోని వాసి



-మెరిసిన ఆదోని వాసి ప్రముఖ చిత్ర కళాకారుడు ఎన్ కీర.







ఆదోని (పల్లె వెలుగు):

క్రియేటివ్ హార్ట్స్ వారి ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6,7,8 తేదీలలో హైదరాబాద్ లోని నెహ్రూ ఆర్ట్ గ్యాలరీలలో నిర్వహించిన జాతీయస్థాయి చిత్రకళా పోటీలు, ప్రదర్శనలో ఆదోని వాసి ప్రముఖ చిత్రకారుడు యన్.కీర మెరిశాడు. ఈ ప్రదర్శన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు జానపద కళావిలువలు అనే కంసెప్ట్ తో జాతీయస్థాయిలో వివిధ రాష్ట్రాల నుండి చిత్రించిన పలువురు చిత్రకారుల చిత్రాలను ప్రదర్శన జరపడం జరిగింది. అందులో ఆదోని పట్టణానికి చెందిన ప్రముఖ చిత్రకారుడు, నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర వేసిన చిత్రం ఎన్నికై ప్రదర్శించబడింది. ఈ సందర్భంగా డ్రాయింగ్ ఉపాధ్యాయుడు యన్.కీర మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కేరళ, తమిళనాడు, వెస్ట్ బెంగాల్, మహారాష్ట్ర, ఒరిస్సా తదితర రాష్ట్రాల నుండి దాదాపు 350 మంది మహా మహా చిత్రకారులు పాల్గొనగా అందులో 40 చిత్రాలు చిత్రకళాప్రదర్శనకు ఎంపిక చేయడం అందులో నేను వేసిన జల్లికట్టు చిత్రం ఎన్నికకావడం చాలా సంతోషాన్నించిందన్నారు. మూడవ రోజు అనగా 8వ తేదీన ముఖ్య అతిథులు ప్రముఖ సాహితీవేత్త, రచయిత బ్రహ్మశ్రీ పురాణపండ శ్రీనివాస్, ఏపి సృజనాత్మక మరియు సాంస్కృతి కమిషన్ ఛైర్మన్ తేజస్వీ పొడపాటి, దక్షిణకాళీ చిత్రం హీరో సుబ్బు చంద్రగిరి, కవి సుబ్బు ఆర్ వి, ప్రముఖ చిత్రకారులు చిత్రకళాబ్రహ్మ శేషబ్రహ్మం, చిత్రకళాతపస్వి శివప్రసాద్ దాకోజి గార్ల చేతుల మీదుగా నాకు "గోల్డన్ స్ట్రోక్ అవార్డు"తో సన్మానించారన్నారు. అంతటి మహా ఉద్ధండుల చేతుల మీదుగా అవార్డు తీసుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ చిత్రకళా పోటీలు, ప్రదర్శన నిర్వహించిన క్రియేటివ్ హార్ట్స్ అకాడమి వ్యవస్థాపకులు ప్రముఖ చిత్రకారులు చిత్రకళా సార్వభౌమ బిరుదుతో సత్కరించబడిన అంజి అకొండి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్ర భక్తులకు సేవా కార్యక్రమం



యువ నాయకులు చెన్నంపల్లి మారుతి నాయుడు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం.





ఆదోని (పల్లె వెలుగు):

మహాశివరాత్రి సందర్భంగా పాదయాత్ర భక్తులకు తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారుతి నాయుడు సేవా కార్యక్రమం.మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీశైలం మల్లికార్జున స్వామి దర్శనానికి పాదయాత్రగా వెళ్తున్న భక్తులకు ఆదోని బైపాస్‌లోని 41 అడుగుల ఆంజనేయ స్వామి గుడి సమీపంలో ఉచితంగా మంచినీళ్ల బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మారుతి నాయుడు చేపట్టారు.ఈ సందర్భంగా మారుతి నాయుడు మాట్లాడుతూ, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని పాదయాత్ర చేస్తున్న భక్తులకు ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. భక్తుల ఆరోగ్యం, సౌకర్యాలే తమ ప్రధాన లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్ర కార్యదర్శి వెంకటేష్ చౌదరి,హనుమంతు వాల్మీకి, వెంకటేష్, కాశన్న, జయరామ్, లక్ష్మీనారాయణ, వినయ్, జేపీ, వెంకటేష్, తరుణ్, బసవ, పాల ఉసేని తదితరులు పాల్గొని సేవా కార్యక్రమాన్ని ప్రారంభించారు.

## గాంధీజీ పేరును తొలగించొద్దు జాతీయ ఉపాధి హామీ పథకంపై నిరసన

కొలిమిగుండ్ల విలేకరి (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :-



జాతీయ ఉపాధి హామీ పథకం మహాత్మా గాంధీజీ పేరు మీద యధావిధిగా కొనసాగించాలి అంటూ అవుకు మండలం సిపిఐ పార్టీ కార్యదర్శి నాగాంజనేయులు స్థానిక ఉపాధి పథకం ఆఫీసర్ ఎకి మెమరాండంఇచ్చారు.వివరాల్లోకి వెళితే అవుకు పట్టణంలోని జాతీయ ఉపాధి హామీ పథకం ఆఫీసు నందు ఏపీఓకి వినతి పత్రం సమర్పించడం జరిగినది. ఉపాధి కూలీలకు నష్టము కలిగించేటువంటి కొత్త చట్టం వికసిత్ భారత్ జి రామ్ జి బిల్లునుఉపసంహరించుకోవాలని రాష్ట్ర ప్రభుత్వంపై భారం మోపుతున్న కేంద్ర ప్రభుత్వ కుట్రలను రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం వ్యతిరేకించాలని అలాగే ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని కూలీలకు రోజుకు వేతనం 600 రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వంపై 40% భారాన్ని వేయనున్న కేంద్ర ప్రభుత్వం తక్షణమే రెండు లక్షల కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఏపీవో ఆఫీసు నందు డిమాండ్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి అందే రమేష్ ఏ మద్దిలేటి, రామాంజనేయులు,రజాక్ భాష, పెద్దరాజు,రాముడు, చిన్న రాజు, బాలకృష్ణ, చెన్నమ్మ,పుల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# షేర్ ఖాన్ గుడిసె వాసులకు అక్కడే ఇంటి పట్టాలు ఇవ్వాలని తహసిల్దార్ వినతి





**ఆదోని (పల్లె వెలుగు):** ఆదోని పట్టణంలోని షేర్ ఖాన్ కొట్టాల ప్రాంతంలో గత 60 సంవత్సరాలుగా నివాసం ఉంటున్న నిరుపేద కుటుంబాలకు, వారు నివసిస్తున్న చోటే ఇంటి పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ షేర్ ఖాన్ గుడిసె వాసుల సంఘం నాయకులు జులే కాబి, మహాభాష,శివ, సిఐటియు నాయకులు లక్ష్మన్న,గోపాల్, తెలిపారు. ఈరోజు సమస్యలతో కూడిన వేదిపత్రాన్ని ఆదోని తహసిల్దార్ శేషఫణి, వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా గుడిసె వాసుల ప్రతినిధులు మాట్లాడుతూ..దాదాపు 60 సంవత్సరాల నుండి షేర్ ఖాన్ కొట్టాలలో మూడు తరాలుగా పేదలు గుడిసెలు వేసుకుని జీవిస్తున్నారు. ఇన్నాళ్లు ఇక్కడే నివాసం ఉంటున్నా, నేటికీ తమకు ఎలాంటి యాజమాన్య హక్కులు (పట్టాలు) లేకపోవడం తో ఇక్కడ వాసులు తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్నారని వారు తెలిపారు. కనీస మౌలిక సదుపాయాలకు దూరమవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.సామాజిక న్యాయం ప్రకారం, ఏ ప్రాంతంలో అయితే పేదలు ఏళ్ల తరబడి నివసిస్తున్నారో, అదే ప్రాంతంలో వారిని క్రమబద్ధీకరించి పట్టాలు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.వినతి పత్రాన్ని స్వీకరించిన తహసిల్దార్ ఈ విషయంపై సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపి నిబంధనల ప్రకారం న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేర్ ఖాన్ కొట్టాల ప్రాంత గుడిసె వాసులు శివరాజు, రామంజి, వీరేష్, మల్లయ్య, శాంతమ్మ, ఫాతిమా, మారెక్కలక్ష్మి, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ


-నీట్, ఈఏపీ సెట్ పరీక్షలకు 45 రోజుల శిక్షణ
-మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి
-రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

**అమరావతి, నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 (పల్లె వెలుగు ):** రాష్ట్రంలో నీట్, ఈఏపీ సెట్ పరీక్షలకు హాజరయ్యే మైనారిటీ విద్యార్థుల కోసం ఉచిత శిక్షణ ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.సోమవారం అమరావతిలో విడుదల చేసిన ఒక ప్రకటనలో ఉచిత శిక్షణకు సంబంధించిన వివరాలను మంత్రి ఫరూక్ వెల్లడించారు. మైనారిటీ సంక్షేమ శాఖ నేతృత్వంలో, సెంటర్ ఫర్ ఎడ్యుకేషనల్ డెవలప్మెంట్ ఆఫ్ మైనారిటీస్ (సీఈడీఎం) ద్వారా మైనారిటీ విద్యార్థులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. నీట్, ఈఏపీ సెట్ ల పోటీ పరీక్షల్లో ఉన్నతమైన మార్కులను సాధించి, మంచిర్యాంకులతో వైద్య, ఇంజనీరింగ్, వ్యవసాయ, ఫార్మా తదితర అండర్ గ్రాడ్యుయేషన్ ( యూజీ కోర్సులు) కోర్సుల్లో అడ్మిషన్ పొందేందుకు వీలుగా మైనారిటీ విద్యార్థులకు ఉచిత శిక్షణ ఇవ్వబోతున్నట్లు తెలిపారు. ఉచిత శిక్షణను ఆన్ లైన్, ఆఫ్ లైన్ విధానాలలో 45 రోజుల పాటు అందించడం జరుగుతుందన్నారు.నీట్, ఈఏపీ సెట్ ల శిక్షణలో నిష్ణాతులైన అధ్యాపకుల చేత బోధనా తరగతులు నిర్వహించడం జరుగుతుందని మంత్రి ఫరూక్ తెలిపారు.ఈ అవకాశాన్ని మైనారిటీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు సీఈడీఎం వెబ్ సైట్:లేదా విజయవాడ సీఈడీఎం కేంద్ర కార్యాలయం లో సంప్రదించాలన్నారు.అలాగే ఫోన్ నెంబర్:0866-2970567, మొబైల్ నెంబర్



:73867 89966 సంప్రదించి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చని మైనారిటీ మంత్రి ఫరూక్ తెలిపారు.

# బాల అకాడమి పాఠశాలలో ఘనంగా పుస్తక విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శనలు









**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.** నంద్యాల పట్టణంలోని స్థానిక పార్కు రోడ్డు సమీపంలో గల బాల అకాడమి పాఠశాలలో 09 - 02 - 2026 వ తేదిన అనగా సోమవారము " పుస్తక విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శన" ను ఏర్పాటు చేయడము జరిగినది. ఈ కార్యక్రమానికి పాఠశాల డైరెక్టర్ రవీంద్రనాథ్ , కరస్పాండెంట్ మాధవీలత మేడమ్ ముఖ్య అతిధులుగా పాల్గొని నేటి సమాజానికి మరియు యువతకు పుస్తక సమీక్షలు చాలా అవసరమని, యువతను, సమాజాన్ని చైతన్య పరుచుటకు " పుస్తక పఠనం చాలా ఉపయోగకరము అని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు పాఠశాల చిన్నారులు పాల్గొనడము జరిగినది.

# ఎస్ వి వి ఫంక్షన్ హాల్ ప్రారంభించిన మంచు మనోజ్ దంపతులు





**దొర్నిపాడు ఫిబ్రవరి 9 పల్లె వెలుగు న్యూస్** మండల కేంద్రమైన దొర్నిపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎస్ వి వి ఫంక్షన్ ఫంక్షన్ హాల్ నుసోమవారం సినీ నటుడుమంచు మనోజ్, మౌనిక దంపతులు ప్రారంభించారు, గ్రామీణ ప్రాంతంలో అధునాతన హంగులతో మా మామ మాజీ ఎంపీపీ భూమా బ్రహ్మానందరెడ్డి ఆయన కుమారులు లై న నా బావమరుదులు భూమా సందీప్ రెడ్డి సంతోష్ రెడ్డిలుకళ్యాణ మండపం నిర్మించడం సంతోషంగా ఉందన్నారు, ప్రారంభ వేడుక కార్యక్రమానికి దొర్నిపాడు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలతోపాటు మంచు మనోజ్ అభిమానులు టిడిపి నాయకులు బివి,రామిరెడ్డి ,శేఖర్ రెడ్డి చిక్కేపల్లి రామకృష్ణారెడ్డి ,గన్నవరం కృష్ణారెడ్డి చక్రవర్తి నాయుడు, లింగుట్ల నాయుడు, కానాల దస్తగిరి, భూపన పార్టీ శేఖర్ ,అమరేశ్వర యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండల ఈశ్వర్ నుండి నాకు ప్రాణహాని ఉంది నన్ను కాపాడండి: బాధితుడు కే. రాజ్ కుమార్ ఆవేదన

-విలేకరులకు విరాలను వెల్లడిస్తున్న బాది తుడు రాజ్ కుమార్




**పల్లె వెలుగు-డోన్** తనను చంపేందుకు కుట్ర పన్నారని, బండల ఈశ్వర్ అనే వ్యక్తి నుండి తనకు ప్రాణహాని ఉందని త్రివర్ణ కాలనీకి చెందిన రాజ్ కుమార్ ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తనపై ఈ నెల 4వ తేదీ ఉదయం 8:13 గంటలకు డోన్ పట్టణంలోని రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న అమ్మ హోటల్ వద్ద ఆయన టీ తాగుతుండగా, బండల ఈశ్వర్ నలుగురు గుర్తు తెలియని వ్యక్తులతో కలిసి అక్కడికి వచ్చి తన వైపు కోపంగా వేలు చూపిస్తూ పరుష పదజాలంతో దూషించడమే కాకుండా, గతంలో రమేష్ అనే వ్యక్తికి పట్టిన గతే నీకు పడుతుందని, నిన్ను కూడా చంపేస్తామని బహిరంగంగా బెదిరించినట్లు బాధితుడు పేర్కొన్నారు. ఈ ఘటనను స్థానికులు కరీం,శివలింగం కూడా గమనించారని తెలిపారు. ఈ విషయంపై రాజ్ కుమార్ డీఎస్పీ ను కలిసి ఫిర్యాదు చేశారు. డీఎస్పీ ఆదేశాల మేరకు స్థానిక సిబ్బంది సీసీ కెమెరాలను పరిశీలించగా, సదరు ఘటన జరిగినట్లు ప్రాథమికంగా నిర్ధారణ అయ్యింది. దీంతో పోలీసులు ఫిర్యాదు చేయాలని సూచించారు. "నేను ఒక నిరుపేద దళితుడిని. బండల ఈశ్వర్ కావాలనే మనుషులను పిలిపించి నన్ను చంపాలని చూస్తున్నాడు. నాకు ఏ హాని జరిగినా దానికి బండల ఈశ్వరే బాధ్యుడు" అని రాజ్ కుమార్ స్పష్టం చేశారు. పోలీసులు వెంటనే స్పందించి బండల ఈశ్వర్ మరియు అతనితో ఉన్న ఇతర వ్యక్తులపై కేసు నమోదు చేసి, తనకు రక్షణ కల్పించాలని ఆయన విన్నవించారు.

# మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ఫక్రుద్దీన్ కన్నుమూత

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఫక్రుద్దీన్ మరణం పార్టీకి తీరని లోటు.



**ఆదోని (పల్లె వెలుగు):** ఈరోజు రాయచూరులో మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ ఫక్రుద్దీన్ స్వర్గస్తులైన విషయం అత్యంత దుఃఖంతో తెలియజేస్తున్నాము.వారి పార్థివ దేహాన్ని ఈరోజు సాయంత్రం 5:00 గంటలకు ఆదోనికి తీసుకొని రావడం జరుగుతుంది.రేపు మధ్యాహ్నం 1:00 గంటలకు వారి అంత్యక్రియలునిర్వహించబడతాయని కుటుంబ సభ్యులు తెలియజేశారు.ఈ దుఖః సమయంలో వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన, మాజీ శాసనసభ్యులు, మీనాక్షి నాయుడు, టిడిపి సీనియర్ ఉమాపతి నాయుడు.

# రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోన్లు



**_బండి ఆత్మకూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 9:** రైతులకు అందుబాటులో కిసాన్ డ్రోన్లు రానున్నాయని బండి ఆత్మకూరు మండలం వ్యవసాయ అధికారి పవన్ కుమార్ పేర్కొన్నారు.సోమవారం మండల పరిధిలో ఉన్న ఏ కోడూరు గ్రామంలో యాప్ ద్వారా కిసాన్ డ్రోన్ ల వినియోగాన్ని వ్యవసాయాధికారి పరిశీలించారు. క్యాబ్ బుకింగ్ తరహా లోనే డ్రోన్ సేవలు అందుబాటులోకి రానున్నాయని ఆయన పేర్కొన్నారు. క్యాబ్ బుక్ చేసుకున్నంత సులభంగా వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్ సేవలు బుకింగ్ చేసుకోవచ్చని, డ్రోన్ సేవలతో పురుగుల మందులు, ఎరువులు విత్తనాలు, వ్యవసాయ భూముల పై చల్లుకునే సౌకర్యం ఉందన్నారు.దీనివల్ల సమయం కూలీల వ్యయం గణనీయంగా తగ్గుతుందని అన్నారు.రైతులు ప్లే స్టోర్లో అందుబాటులో ఉన్న యుబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్ యాప్ ద్వారా లేదా క్యూ ఆర్ కోడ్ డ్రోన్ సేవలను పొందవచ్చు అని అన్నారు. ఏపీ ఏఐఎంఎస్ యాప్ లో అనేక వ్యవసాయ సేవలు పొందే వీలు ఉందని అన్నారు రైతులకు మరింత సౌలభ్యం కల్పించే దిశగా ప్రతి గ్రామంలో అద్దెకు డ్రోన్ సేవలు అందుబాటులో ఉన్నాయని, ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని, గ్రామాలలో కిషన్ డ్రోన్ సేవల గురించి రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ విస్తరణ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు వీఏఏ శ్రీనివాస్ రెడ్డి పలువురు రైతులు పాల్గొన్నారు.

పల్లె వెలుగు
మంగళవారం 10-02-2026

# చేర్యాల పట్టణ అభివృద్దే నా లక్ష్యం

-ముస్త్యాల అరుణ బాల్ నర్సయ్య 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి



సిద్దిపేట,ఫిబ్రవరి 09
చేర్యాల మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ, బలపరిచిన 6వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి ముస్త్యాల అరుణ బాల నర్సయ్య, ఎన్నికలలో భాగంగా ఆరో వార్డు పరిధిలో ఉన్న ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రతి ఒక్కరితో అనురాగ ఆప్యాయంతో ఆధార అభిమానాలతో పలకరిస్తూ ఎన్నికల్లో ఓటర్లు కారు గుర్తకు ఓటు వేసి గెలిపించి తమను ఆశీర్వదించమని కోరారు.నిస్వార్థ సేవకురాలుగా ఉంటానని ఆరవవార్డు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇచ్చారు.వారు మాట్లాడుతూ.. ప్రజలకు ఏ సమస్య ఉన్న ప్రజల వద్దకే వెళ్లి పరిష్కరిస్తానని చేర్యాల పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని చేర్యాలను అభివృద్ధి పథంలో నడిపిస్తానంటూ "మీ ఓటు నా బలం మీరే నా బలగం" అని అన్నారు.ఆరో వార్డులో ఉన్న సమస్యలను సి.సి రోడ్లు గాని డ్రైనేజ్ వ్యవస్థను, వీధి దీపాలు, రేషన్ కార్డుల మంజూరు. పెన్షన్ల మంజూరు ప్రత్యేక దృష్టి,పెట్టి అన్ని రంగాలుగా 6వ వార్డు అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మందలూరులో పార్వేట ఉత్సవాలు



రుద్రవరం. పల్లె వెలుగు :
మండలంలోని మందలూరు గ్రామంలో సోమవారం పార్వేట ఉత్సవాలు ఘనంగా జరిగాయి. అహోబిలం లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ పల్లకి ఆళ్లగడ్డ మండలం జంబులదిన్నె నుంచి మందలూరు గ్రామ సమీపంలోకి రాగానే గ్రామ పెద్దలు ఆనవాయితి ప్రకారము డప్పులు,మంగళ వాయిద్యాలతో ఉత్సవ పల్లకిని గ్రామంలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపిక చేయబడిన తెలుపుపై ఉత్సవ పల్లకిని కొలువు తీర్చి గ్రామస్తులు ఘనంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఫిబ్రవరి 12వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చెయ్యండి. సిఐటియు

-సమ్మెకు సంబంధించిన వాల్ పోస్టర్లు విడుదల



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
ఫిబ్రవరి 19వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు రైతు సంఘం ఆధ్వర్యంలో సమ్మెకు సంబంధించినటువంటి వాల్ పోస్టర్లు పిల్లలు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి టి, రామచంద్రుడు సిఐటియు జిల్లా కార్యదర్శి వెన్న బాల వెంకట్ మాట్లాడుతూ కార్మికులను ఉద్యోగులను కట్టు బానిసల్లాగా చేసే లేబర్ కోట్లను రద్దుచేసి కార్మిక చట్టాలను అమలు చేయాలని, అలాగే ఈ మధ్యకాలంలో తీసుకువచ్చిన విత్తన విద్యుత్ మార్కెట్ చట్టాలను ఉపసంహరించుకోవాలని అన్ని పథకాలు అమలు అయ్యేలాగా నూతన కరువు చట్టాన్ని చేయాలని కోరారు . మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం 25న వెంటనే పునరుద్ధరించాలని 2025 ఉపాధి చట్టాన్ని రద్దు చేయాలని 200 రోజుల పని దినాలు పెంచి కూలి 600 రూపాయలు ఇవ్వాలని, నిత్యవసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరుతూ ఫిబ్రవరి 12వ తేదీ జరగబోయే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రత్నమయ్య రైతు సంఘం నాయకులు రామకృష్ణ సంజీవ రాయుడు, ప్రభుదాసు మహిళా సంఘం తిరుపతమ్మ గ్రేస్ మ్మ తోపాటు మహిళలు కార్మికులు పాల్గొన్నారు.

# తృప్తి కాంటీన్‌లో కలెక్టర్ భోజనం ఆహార నాణ్యతపై సంతృప్తి



ప్రజలు, అధికారులతో కలిసి తృప్తి కాంటీన్లో భోజనం చేసిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్



పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
రాష్ట్ర సచివాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంత్రులు, కార్యదర్శులతో నిర్వహించిన సమావేశం అనంతరం భోజన విరామ సమయంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి, జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్ లు జిల్లా అధికారులు, ప్రజలతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. సోమవారం కలెక్టరేట్ ఆవరణలో మెప్మా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తృప్తి కాంటీన్లో భోజనం చేసిన కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లు అక్కడ అందిస్తున్న ఆహార పదార్థాల నాణ్యత, పరిశుభ్రత, వంట విధానం, ధరలు తదితర అంశాలపై సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. సామాన్య ప్రజలకు తక్కువ ధరకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలనే లక్ష్యంతో తృప్తి కాంటీన్లను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు నేరుగా ఉపయోగపడే ఈ తరహా సంక్షేమ కార్యక్రమాల అమలులో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మెప్మా పీడీకి కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ లతో పాటు పలువురు జిల్లా అధికారులు మధ్యాహ్న భోజనంలో పాల్గొన్నారు.

# శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాలలో పరిశ్రమల అనువర్తనాలపై శిక్షణ

నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 09 (పల్లె వెలుగు):
శాంతిరామ్ ఇంజనీరింగ్ కళాశాల (ఆటోనమస్), నంద్యాలలోని కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మెషిన్ లెర్నింగ్ విభాగం ఆధ్వర్యంలో "డీప్ లెర్నింగ్ ఎసెన్షియల్స్: మోడల్స్, ఆర్కిటెక్చర్స్ అండ్ అప్లికేషన్స్" అనే అంశంపై ఒక వారం రోజుల వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నట్లు కళాశాల యాజమాన్యం తెలిపింది.ఈ వర్క్‌షాప్ 2026 ఫిబ్రవరి 9 నుండి 14 వరకు నిర్వహించబడనుంది. ఈ కార్యక్రమానికి ఇండియన్ సర్వర్స్ సంస్థ వ్యవస్థాపకుడు మరియు సీఈఓ సాయి సతీష్ రిసోర్స్ పర్సన్‌గా పాల్గొని, డీప్ లెర్నింగ్‌లోని మౌలిక సూత్రాలు, ఆధునిక మోడల్స్, ఆర్కిటెక్చర్లు మరియు వాటి పరిశ్రమల అనువర్తనాలపై శిక్షణ ఇవ్వనున్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ, "కృత్రిమ మేధస్సు మరియు మెషిన్ లెర్నింగ్ రంగాలు భవిష్యత్ ఇంజినీరింగ్ విద్యలో కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇటువంటి వర్క్‌షాప్‌లు విద్యార్థుల్లో పరిశ్రమకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడంలో సహాయపడతాయి" అని అన్నారు.అలాగే విభాగాధిపతి డా. జె. డేవిడ్ సుకీర్తి కుమార్ మాట్లాడుతూ, "డీప్ లెర్నింగ్ అనేది కేవలం సిద్ధాంత పరమైన అంశం కాదు. ప్రాక్టికల్ అప్లికేషన్లతో కూడిన శిక్షణ ద్వారా విద్యార్థులు పరిశోధన మరియు పరిశ్రమ రంగాలకు సిద్ధమవుతారు" అని తెలిపారు.ఈ వర్క్‌షాప్‌ను స్టూడెంట్ బ్రాంచ్ మరియు ఎడ్యుకేషన్ సొసైటీ




సహకారంతో నిర్వహిస్తున్నారు. కార్యక్రమం సెమినార్ హాల్లో జరుగనుంది.ఈ కార్యక్రమానికి ప్రోగ్రాం కోఆర్డినేటర్‌గా పి. జేకబ్ విజయ కుమార్ వ్యవహరిస్తున్నారు. ఈ వర్క్‌షాప్ విద్యార్థులు మరియు అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

# లారీ, బస్ డ్రైవర్లకు ఉచిత ఆరోగ్యకంటి పరీక్షలు

**రోడ్డు భద్రతకు 'మేకింగ్ ది డిఫరెన్స్'తో కలిసి రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే కార్యక్రమం.**







పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.
రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రైవేట్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా "మేకింగ్ ది డిఫరెన్స్" ఎన్జీఓ సహకారంతో నంద్యాల లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రాంగణంలో లారీ డ్రైవర్లు, బస్ డ్రైవర్లు, క్లీనర్లకు రెండు రోజుల పాటు ఉచిత ఆరోగ్య మరియు కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో అవసరమైన వారికి ఉచితంగా కంటి అద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల జిల్లా అదనపు ఎస్పీ కుమారి జావళి, రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ వంగర, నంద్యాల ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ మాధవీలత, ట్రాఫిక్ సీఐ చాను బాషా, లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 200 మంది డ్రైవర్లకు సాధారణ ఆరోగ్య పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ కుమారి జావళి మాట్లాడుతూ డ్రైవర్ల ఆరోగ్యం రోడ్డు భద్రతకు కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలను డ్రైవర్లు సద్వినియోగం చేసుకోవాలని, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రాయలసీమ ఎక్స్‌ప్రెస్ వే ప్రాజెక్టు హెడ్ మదన్మోహన్ వంగర మాట్లాడుతూ డ్రైవర్ల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి డ్రైవర్ వినియోగించుకోవాలని కోరారు. అలాగే ఏవైనా ప్రమాదాలు జరిగినప్పుడు 1033 హెల్ప్‌లైన్ నంబర్‌ను వినియోగించుకోవాలని సూచిస్తూ, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. కర్నూల్ నుంచి కడప వరకు ఉన్న హైవే మార్గంలో రెండు రెస్ట్ ఏరియాలు, నాలుగు ట్రక్ లే-బైలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. డ్రైవర్లు అలసటగా అనిపించినప్పుడు అక్కడ వాహనాలను నిలిపి విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. రెస్ట్ ఏరియాలు, ట్రక్ లే-బై లొకేషన్లకు సంబంధించిన క్యూఆర్ కోడ్ కరపత్రాలను ముద్రించి పంపిణీ చేస్తున్నట్లు వెల్లడించారు.

# బతుకు బండి కదిలింది-నేరనికి నుంచి కదిలిన వలస కూలీలు

**బొలెరోలో గుంటూరుకు వలసలు వెళ్తున్న కూలీలు**

హోళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 09
మండల పరిధిలోని నేరనికి గ్రామం నుంచి సోమవారం దాదాపు 40 దళిత కుటుంబాలు వ్యవసాయ కూలీలు గుంటూరుకు బతుకు తెరువుకోసం బొలెరోలో బయలు దేరారు. మండలంలోని పలుగ్రామాల నుంచి దాదాపు ఇప్పటి వరకు చాలా మంది వలసలు వెళ్లిన ట్లు తెలుస్తోంది. గుంటూరు ప్రాంతాల్లో పత్తి, వేరుశనగ పొలాల్లో పనులు చేసేందుకు వెళ్లారు. మరికొంత మంది హైదరాబాద్, బెంగళూరు పట్టణాల్లో సిమెంట్, గృహనిర్మాణ పనులకు కూలీలుగా పనిచేసేందుకు వెళ్తున్నట్లు వలస కూలీలు చెబుతున్నారు. స్థానికంగా పంట పొలాల్లో పనులు లేక అధికారులు ఉపాధి హామీ పనులు గత 12 నెలలుగా ఈ గ్రామంలో జరగడంలేదని కూలీలు వాపోతున్నారు.





# క్షేత్రస్థాయి పర్యటనలతోనే సమస్యల గుర్తింపు





**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
కర్నూలు నగరపాలక అధికారులు, సచివాలయ సిబ్బంది ప్రతిరోజూ క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే ప్రజా సమస్యలను సకాలంలో గుర్తించవచ్చని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ పేర్కొన్నారు. నగర పరిధిలోని 34వ వార్డు నిర్మల్ నగర్‌లో సోమవారం ఆయన వివిధ కాలనీల్లో పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉద్యానవనాల కోసం కేటాయించిన స్థలాలు అన్యాక్రాంతం కాకుండా సంబంధిత విభాగాలు, శాఖల అధికారులతో సమన్వయం చేసుకుని పరిరక్షించాలని సూచించారు. డ్రైనేజీ కాలువల్లో తాగునీటి పైపులైన్లు ఉండకూడదని, ఎట్టి పరిస్థితుల్లోనూ నీటి కలుషితానికి అవకాశం కలగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇటువంటి సమస్యలు క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడే బయటపడతాయని, సంబంధిత అధికారులు ప్రతి రోజు ఉదయం కాలనీల్లో పర్యటించాలని ఆదేశించారు. నాల్గవ పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురు రహదారిలో డ్రైనేజీ కాలువ అధ్వాన్నంగా ఉండటంపై కమిషనర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పారిశుద్ధ్య సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలని, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం తగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, డిసిపి వెంకటరమణ, ఎంఈ మనోహర్ రెడ్డి, డిఈఈ కృష్ణలత, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్యాపిలి వద్ద రోడ్డు ప్రమాదం ఐదేళ్ల బాలుడు మృతి

**పల్లె వెలుగు-ప్యాపిలి**
మండల పరిధిలోని వెంగళంపల్లి గ్రామ చెరువు సమీపంలో-44 జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ ఐదేళ్ల బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల కథనం ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి ద (01:10 గంటల సమయంలో) వెంగళంపల్లి చెరువు సమీపంలో ఓ ఎయిచర్ లారీ (39 9409) డ్రైవర్ అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఒక్కసారిగా కుడివైపునకు మలుపు తిప్పాడు. ఇదే క్రమంలో వెనుక వస్తున్న కారు (39+7854) అదుపు చేయలేక లారీని బలంగా ఢీకొట్టింది. తీవ్ర విషాదం: ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సుబ్రవేటి శశాంక్ (5) అనే బాలుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మరో నలుగురు వ్యక్తులు తీవ్రంగా



గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనాన్ని వదిలేసి అక్కడి నుండి పరారయ్యాడు. కేసు నమోదు: సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు. ప్యాపిలి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం: ఐదేళ్ల బాలుడు మృతి. లారీ డ్రైవర్ నిర్లక్ష్యమే



కారణం.. నలుగురికి తీవ్ర గాయాలు ప్యాపిలి (వెంగళంపల్లి): మండల పరిధిలోని వెంగళంపల్లి గ్రామ చెరువు సమీపంలో -44 జాతీయ రహదారిపై సోమవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ ఐదేళ్ల బాలుడు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఘటన వివరాలు: పోలీసుల కథనం ప్రకారం.. సోమవారం అర్ధరాత్రి 01:10 గంటల సమయంలో) వెంగళంపల్లి చెరువు సమీపంలో ఓ ఎయిచర్ లారీ (39 9409) డ్రైవర్ అత్యంత నిర్లక్ష్యంగా వ్యవహరించాడు. వాహనాన్ని ఓవర్‌టేక్ చేసే క్రమంలో ఒక్కసారిగా కుడివైపునకు మలుపు తిప్పాడు. ఇదే క్రమంలో వెనుక వస్తున్న కారు (39+7854) అదుపు చేయలేక లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న సుబ్రవేటి శశాంక్ (5) అనే బాలుడు తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మరో నలుగురు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే లారీ డ్రైవర్ వాహనాన్ని వదిలేసి అక్కడి నుండి పరారయ్యాడు. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, పరారీలో ఉన్న లారీ డ్రైవర్ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నారు.

# దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు




**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**
**స్వచ్ఛతలో నగరాన్ని టాప్‌లో ఉంచుదాం**
**గుత్తేదారుల బిల్లుల నమోదు వేగవంతం**
**డ్రైనేజీ కాలువల్లో పైప్‌లైన్ల తొలగింపు**

**పల్లె వెలుగు కర్నూలు రిపోర్టర్ :**
కర్నూలు నగరపాలక సంస్థ పరిపాలనలో దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ అధికారులను ఆదేశించారు. సోమవారం వెంకటరమణ కాలనీలోని నగరపాలక కార్యాలయంలో ఇంజినీరింగ్, ప్రజారోగ్య, అకౌంట్స్ విభాగాల అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో వివిధ అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వివిధ కారణాలతో పెండింగ్లో ఉన్న గుత్తేదారుల బిల్లుల నమోదు ప్రక్రియను వేగవంతం చేసి, సకాలంలో మంజూరు అయ్యేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఇందుకోసం అవసరమైన ప్రత్యేకంగా తాత్కాలిక సిబ్బందిని నియమించుకోవాలని తెలిపారు. డ్రైనేజీ కాలువల్లో ఉన్న తాగునీటి పైప్‌లైన్లను వెంటనే గుర్తించి తొలగించాలని ఆదేశించారు. స్వచ్ఛ సర్వేక్షన్ మార్గదర్శకాల ప్రకారం అమలు చేయాల్సిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని పేర్కొన్నారు. స్వచ్ఛతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే గోడచిత్రాలు, సుందరీకరణ పనులు, భవన నిర్మాణ వ్యర్థాల సమర్థ నిర్వహణ, పాఠశాలల్లో తడిపొడి చెత్త స్వీయ నిర్వహణపై విద్యార్థులకు చైతన్యం కల్పించడం, పారిశుద్ధ్య కార్మికుల సంక్షేమానికి లోన్ మేళాలను నిర్వహించడం వంటి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్వచ్ఛతలో నగరాన్ని అగ్రస్థానంలో నిలపడానికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ సతీష్ కుమార్ రెడ్డి, ఎస్ఈ రమణమూర్తి, ప్రజారోగ్య అధికారి డాక్టర్ నాగ ప్రసాద్, కార్యదర్శి నాగరాజు, ఎంఈలు మనోహర్ రెడ్డి, గిరిరాజ్, డిఈఈలు కృష్ణలత, నరేష్, సూపరింటెండెంట్ మంజూర్ బాష తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 12 నా బండే గురువు స్వాముల జాతర మహోత్సవం

**వివిధ ప్రాంతాల నుండి తరలి వస్తున్న వేలాది మంది భక్తులు**

**నందవరం పల్లె వెలుగు ఫిబ్రవరి 9**
నందవరం మండలం పూలచింత గ్రామం లో వెలసిన బండే గురువు స్వామి 120 వ జాతర మహోత్సవం ఫిబ్రవరి 12 నా మఠం ఫీఠాధిపతులు బండే గురువు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మహోత్సవం కు ఇతర రాష్ట్రాల నుండి వేలాది మంది భక్తులు హాజరౌతారు. ఫీఠాధిపతులు బండే గురువు మాట్లాడుతూ ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు ఆకు పూజ,రుద్రాభిషేకం వంటి పూజలు నిర్వహిస్తామని అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని రెండు గంటల నుండి పల్లకి,నందికోళ్లు మేళతాలతో స్వామి వారికి పూజలు నిర్వస్తామని నాలుగు గంటలకు రథోస్తవం,10 గంటలకు భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ జాతర మహోత్సవం కు భక్తులు,ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.




## చర్చి పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి విరాళం అందజేసిన టీడీపీ సీనియర్ నాయకుడు తాటికొండ బుగ్గరాముడు



**పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.**
నంద్యాల జిల్లా శ్రీశైలం నియోజకవర్గం లోని బండిఆత్మకూరు మండలం లింగాపురం గ్రామం నందు సి ఎస్ ఐ చర్చి పునఃప్రతిష్ట కార్యక్రమానికి బేడా బుడగజంగాల అధికార ప్రతినిధి, నంద్యాల 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ టీడీపీ ఇంచార్జి తాటికొండ బుగ్గరాముడు 10వేల రూపాయలు ఆర్థిక విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో బుగ్గరాముడు మాట్లాడుతూ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి శ్రద్దలతో ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించాలి అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి పెద్దలు సుధాకర్,సంపత్,శివ,యేసు మరియు స్థానిక టీడీపీ నాయకులు వద్దే నాగేంద్ర, హిమామ్ హుస్సేన్, రాజు, వెంకటేశ్వర్లు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.?

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన నోడల్ అధికారి డాక్టర్. రఘు




**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 9**
గూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరుగుచున్న ప్రధానమంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ లో భాగంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంచార చికిత్స కార్యక్రమ జిల్లా నోడల్ అధికారి డాక్టర్. రఘు సందర్శించినారు, ఈ సందర్భంగా అక్కడికి వచ్చిన పలువురు గర్భవతులను పరీక్షించి వారితో మాట్లాడి ఆరోగ్యంపై ఆరా తీశారు. హై రిస్క్ గర్భిణీలను గుర్తించి తక్కువ ఎత్తు ,అధిక రక్తపోటు,ఐరన్ లోపాలు,ఆలస్యంగా గర్భం దాల్చడం తదితర వివరాలు తెలుసుకొని ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలన్నారు. రక్తం తక్కువగా ఉన్నా,పెరుగుదల లేకపోయినా నిపుణులైన వైద్యులను సంప్రదించాలని,స్థానికంగా లభించే కూరగాయలు,ఆకుకూరలు,పప్పు దినుసులు,పండ్లు ఎక్కువగా ఆహారంలో తీసుకొనేలా చూడాలన్నారు. ఆరోగ్య పర్యవేక్షకులు,ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు వారానికి ఒక్కసారైనా వారితో మాట్లాడాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డాక్టర్. షఫీయా బేగం,డాక్టర్ సుప్రియ, స్టాఫ్ నర్స్ అంజలి,ఆశా కార్యకర్తలు మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్యతో నిత్యం అవస్థలు పడుతున్న ప్రజలు



**గూడూరు పల్లెవెలుగు ఫిబ్రవరి 9**
గూడూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతుంది. గూడూరు పట్టణం మునిసిపాలిటీ అయినప్పటికీ రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని గతంలో ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినప్పటికీ కార్యహరూపం దాల్చకుండా పోయింది దీంతో ప్రధాన రహదారి ఏర్పుగా ఉండటంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. పట్టణంలోని ప్రధాన రహదారిపై రద్దీ పెరుగుతున్న మున్సిపల్ అధికారులు పోలీసు శాఖ ఎలాంటి చర్యలను తీసుకోవడం లేదు. ప్రతిరోజు ట్రాఫిక్ సమస్య ఏర్పడుతున్న అధికారులు మాత్రం పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారని ప్రజలు వాపోతున్నారు. సాక్షాత్తు స్థానిక పోలీస్ స్టేషన్ ఎదురుగా క్రిమిసంహారక మందుల దుకాణాల యజమానులు ప్రధాన రహదారి లో లారీలతో మందుల బస్తాలు రావడం, దింపుకోవడంతో ట్రాఫిక్ జామ్ అవుతుంది. అలాగే రోడ్డుకి ఇరువైపులా చిరు వ్యాపారులు తోపుడు బండ్లు మోటారు సైకిళ్ళు పెట్టుకుంటున్నారు దీంతో ఏ చిన్న లారీలు ఆటోలు రహదారిపై ఎదురుపడితే పూర్తిగా ట్రాఫిక్ స్తంభించిపోతుంది క్రిమిసంహారక మందుల షాపు యజమానులు గోడౌన్లను ఊరి చివర పెట్టుకొని సరుకులను నిర్వహించుకోవాలని లేనిపక్షంలో ఇలాగే ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడుతుందని ప్రజలు వాపోతున్నారు ఇప్పటికైనా క్రిమి సంహారక మందుల గోదాములను ఊరి చివరన తరలించాలని ప్రజలు కోరుచున్నారు కావున సంబంధిత అధికారులు పోలీసు వారు ట్రాఫిక్ పై దృష్టి సారించి ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

## పూసులూరు గ్రామంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కును అందజేసిన ఎన్ ఎం డి ఫిరోజ్



పల్లె వెలుగు నంద్యాల రూరల్.
నంద్యాల మండలం పూసులూరు గ్రామానికి చెందిన దోర్నాసి హుస్సేనమ్మ తీవ్ర అనారోగ్యంతో ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందారు.చికిత్స అనంతరం ముఖ్యమంత్రి సహాయనిధి కోసం నంద్యాల ఎమ్మెల్యే ఎన్ ఎం డి ఫరూక్ కార్యాలయంలో దరఖాస్తు చేయగా రూ. 66,800/- అక్షరాల: అరవై ఆరు వేల ఎనిమిది వందల రూపాయలు మంజూరు కావడం జరిగింది. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎం డి ఫిరోజ్ పూసులూరులోని స్వయంగా వారి స్వగృహానికి చేరుకొని, హుస్సేనమ్మ యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, మంజూరైన చెక్కును వారికి అందజేశారు.

## దళిత బిడ్డ ఎమ్మెల్యే డా.దాసరి సుధా జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ



పోరుమామిళ్ల, ఫిబ్రవరి 9:
పోరుమామిళ్ల మండల కేంద్రంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద దళిత నాయకులు ఘనంగా దళిత బిడ్డ, బద్వేల్ నియోజకవర్గ శాసనసభ్యురాలు డాక్టర్ దాసరి సుధా జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు మాట్లాడుతూ, డాక్టర్ దాసరి సుధా దళితుల అభ్యున్నతికి నిరంతరం కృషి చేస్తున్న నాయకురాలిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందుండి పోరాడుతున్నారని ప్రశంసించారు. ఆమె ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు దేవుడు ఆయుష్షును ప్రసాదించాలని ప్రార్థించారు. దళితుల గర్వకారణంగా నిలిచిన దాసరి సుధా రాజకీయ జీవితంలో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముత్యాల ప్రసాద్, కడుగు బాబు, మాల మహానాడు బద్వేల్ నియోజకవర్గ అధ్యక్షులు ముత్యాల చెన్నరాయుడు, మండల కన్వీనర్ మూర విజయ్ కుమార్, మాల మహానాడు బద్వేల్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు కారు ప్రవీణ్‌తో పాటు పలువురు దళిత నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. వేడుకల సందర్భంగా అంబేద్కర్ సర్కిల్ వద్ద సందడి వాతావరణం నెలకొని, నాయకుల నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది.

## వెంగళంపల్లి చెరువు వద్ద గుర్తు తెలియని మృతదేహం లభ్యం

పల్లె వెలుగు- డోన్
మండలంలోని వెంగళంపల్లి చెరువు సమీపంలో ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. వివరాల్లోకి వెళ్తే.. చెరువు గట్టుపై ఒక వ్యక్తి విగతజీవిగా పడి ఉండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు. మృతుని వయస్సు సుమారు 60 ఏళ్లు ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. మృతుడు ఎక్కడి వారు? మరణానికి గల కారణాలేమిటి? అనే కోణంలో పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న ప్యాపిలి పోలీసులు దర్యాప్తును వేగవంతం చేశారు. మృతుని వివరాలు తెలిసిన వారు పోలీసులను సంప్రదించాలని కోరారు.



# కాశినాయన ఎమ్మార్వో ను సస్పెండ్ చేయాలంటూ బాధితుల ధర్నా

కాశినాయన ఫిబ్రవరి 9
కాశినాయన మండల తహశీల్దారు తనపై తప్పుడు కేసులు నమోదు చేశారని ఆరోపిస్తూ బద్వేల్ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ బసిరెడ్డి రవీంద్రారెడ్డి ఆధ్వర్యంలో బాధితులు కాశినాయన ఎమ్మార్వో కార్యాలయం ఎదుట సోమవారం ఉదయం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తమకు ఎలాంటి సంబంధం లేని భూములపై భూ ఆక్రమణ చేశారంటూ తహశీల్దారు తప్పుడు కేసులు నమోదు చేయడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. తాము ప్రభుత్వ భూములను ఆక్రమించలేదని, తమ ప్రమేయం లేకుండానే కేసులు నమోదు చేసి తమ రాజకీయ ప్రతిష్టకు భంగం కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. తహశీల్దారు కావాలనే వ్యక్తిగత కక్షతో ఈ కేసులు పెట్టారని ఆరోపించారు. తాము ప్రజాసేవలో ఉన్న వ్యక్తులమని, ఇలాంటి తప్పుడు కేసులతో ప్రజల్లో తమపై చెడ్డ పేరు తీసుకురావడానికి కుట్ర పన్నారని తెలిపారు. ఈ చర్య వల్ల తమ కుటుంబ సభ్యులు, అనుచరులు తీవ్ర మానసిక వేదనకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి అధికారుల వల్ల ప్రజలకు న్యాయం జరగడం లేదని, ప్రజాప్రతినిధులపై తప్పుడు కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని అన్నారు. సంబంధిత భూములకు తమకు ఎలాంటి హక్కులు గానీ, సంబంధం గానీ లేవని, అయినప్పటికీ అక్రమంగా తమ పేర్లను కేసుల్లో చేర్చారని విమర్శించారు. తహశీల్దారు వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు వెంటనే స్పందించాలని, తహశీల్దారును విధుల నుంచి సస్పెండ్ చేసి విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. తమపై నమోదు చేసిన కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ధర్నాలో పాల్గొన్న వారు నినాదాలు చేస్తూ, "తప్పుడు కేసులు రద్దు చేయాలి", "కాశినాయన తహశీల్దారును సస్పెండ్ చేయాలి",




"ప్రజలకు న్యాయం చేయాలి" అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారకుండా పోలీసులు అక్కడికి చేరుకుని బందోబస్తు ఏర్పాటు చేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ మరియు ఉన్నతాధికారులు స్పందించి, బాధితులకు న్యాయం చేయాలని వారు కోరారు.

# శ్రీశైలంలో శివదీక్ష భక్తుల నిరసన







స్పర్శ దర్శనానికి ఆలస్యం అవుతుందని శివ దీక్ష భక్తుల నిరసన,
కృష్ణ దేవరాయ క్యూ లైన్లను విరగ్గొట్టి ఆలయంలోకి చొచ్చుకు వచ్చిన శివ దీక్ష భక్తులు,
కృష్ణదేవరాయ గోపురం నుంచి వందల సంఖ్యలో దూసుకొస్తున్న శివ దీక్ష భక్తులు,
పుష్కరిణి వైపు గేట్లు ఎక్కి ఆలయంలోకి వస్తున్న శివ దీక్ష భక్తులు,

పల్లె వెలుగు శ్రీశైలం...
శ్రీశైలం మహా క్షేత్రంలో ఫిబ్రవరి 8 వ తేదీ నుండి 18 వరకు 11 రోజులపాటు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు మొదలయ్యాయి ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించాల్సిన బ్రహ్మోత్సవాలలో శివ స్వాములు కు అసంతృప్తి జరగడం క్యూ లైన్ లో 8 గంటలకు పైగా వేచి ఉండడం స్వాములకు ఎటువంటి అల్పాహారం కానీ తాగడానికి మంచినీరు గాని ఇవ్వకపోవడంలో అధికారులు విఫలమయ్యారు అనే విషయం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. సహనం కోల్పోయిన శివ స్వాములు క్యూ లైన్ తాళాలు పగలగొట్టుకొని స్వామివారి గర్భాలయ దర్శనానికి వచ్చారు.

# శ్రీశైలంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు

### -భృంగి వాహనసేవ పై ఆదిదంపతులు







పల్లె వెలుగు శ్రీశైలం...
శ్రీశైలంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని నవాహ్నిక దీక్షతో పదకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు రెండవ రోజు శ్రీ స్వామి అమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి.తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణం కోసం జపాలు, పారాయణలు చేయబడ్డాయి.అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు, నిత్యహవనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధముగా ఈ సాయంకాలం ప్రదోష కాలపూజలు, జపానుష్ఠానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరిపించబడుతాయి. భృంగి వాహనసేవ. ఈ బ్రహ్మోత్సవాలలో నిర్వహించబడే వాహనసేవలలో భాగంగా సాయంకాలం శ్రీ స్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ జరిపించబడుతుంది.ఈ సేవలో శ్రీ స్వామిఅమ్మవారి ఉత్సవమూర్తులను అక్కమహాదేవి అలంకార మండపంలో భృంగి వాహనంపై వేంచేబు చేయించి ప్రత్యేక పూజాదికాలు నిర్వహించబడుతాయి. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రధాన వీధులలో గ్రామోత్సవం జరుగనున్నది. గ్రామోత్సవంలో నాదస్వరం, కోలాటం, చెక్కభజన, రాజభటులవేషాలు, కేరళ చండీమేళం, కొమ్ముకొయ్య నృత్యం, ముంభాయ్ డోల్ థేష్, విళక్కు, స్వాగత నృత్యం, వీరభద్రడోలు కునిత, జాంజ్ పథక్ ( కర్ణాటక డోలు) కాళికా నృత్యం, జానపద పగటి వేషాలు, నందికోలు సేవ, గొరవనృత్యం, తప్పెటచిందు, బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లనగ్రోవి, డోలు విన్యాసం, గిరిజన చెంచు నృత్యం తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి.

# 'దూర విద్య'లో అవినీతిపై చర్యలు : డివైఎఫ్ఐ




పల్లె వెలుగు
దూర విద్యలో అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ డిమాండ్ చేసింది. రెగ్యులర్ డిగ్రీతో సమానంగా ఉన్నత చదువులకు అవకాశం కల్పిస్తున్న దూర విద్య కేంద్రాలను అవినీతి కేంద్రాలుగా మార్చడం దుర్మార్గపు చర్య అని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై రాము, జి రామన్న సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్ర, ఆచార్య నాగార్జున యూనివర్సిటీల పరిధిలో ఉన్న ఈ కేంద్రాల పరీక్షల్లో చూచిరాతకు ఒక రకమైన ఫీజు, ఒకరి పరీక్షను మరొకరు రాయడానికి ఒక రకమైన ఫీజు, పేపర్ లీక్ చేసి గైడ్‌లు పెట్టి రాయించేందుకు ఒక ఫీజు వసూలు చేస్తున్నారని తెలిపారు. దీనివల్ల కష్టపడి చదివిన లక్షల మంది నిరుద్యోగ యువతకు తీవ్ర అన్యాయం జరుగుతోందని, అర్హత లేని వారికి అవకాశం ఇవ్వడం తీవ్ర నష్టమని ఆందోళన వ్యక్తం చేశారు. పరీక్షల నిర్వహణ పరిశీలించేందుకు సరైన సిబ్బంది కూడా లేరని తెలిపారు. కొన్ని స్టడీ కేంద్రాల నిర్వాహకులు నిరుద్యోగులను ట్రాప్ చేసి ఈ ఉచ్చులోకి లాగుతున్నారని, ఆన్‌లైన్‌లో విచ్చలవిడిగా ప్రచారం చేస్తూ లాభాలు పోగేసుకుంటున్నారని తెలిపారు. ఆంధ్ర, నాగార్జున విశ్వవిద్యాలయాల పరిధిలో ఉన్న స్టడీ కేంద్రాలపై తనిఖీ నిర్వహించి, సంబంధిత అధికారులపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. దూర విద్య స్టడీ కేంద్రాల ఏర్పాటుకు నిబంధనలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం నిధులు కేటాయించి అభివృద్ధి చేసేందుకు సిబ్బందిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడిన అధికారులపై కఠిన చర్యలు తీసుకోకపోతే ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు.

# సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన







-ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 9

ఎమ్మిగనూరు నియోజకవర్గానికి చెందిన 22 మంది బాధితులకు రూ. 6.09 లక్షలు విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి అందజేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇప్పటివరకు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోని 188 మంది బాధితులు రూ.1.59 కోట్ల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందుకున్నారని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, మండలల పార్టీల అధ్యక్షులు కాసిం వలి, చిన్న రాముడు, ప్రభుదాసు ఎర్రన్న నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గురుజాల మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు, గంజహళ్లి ఉరుసు మహోత్సవాల







-ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

-ఎమ్మెల్యే డా. బి.వి.జయ నాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు పల్లె వెలుగు ఫిబ్రవరి 9

ఎమ్మిగనూరు మున్సిపాలిటీలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు (15-02-2026) సందర్భంగా నందవరం మండలం గురుజాల గ్రామంలోని శ్రీ పర్వతవర్ధన సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో నిర్వహించనున్న కార్యక్రమాలపై, అలాగే 23-02-2026న జరగనున్న శ్రీ శ్రీ సద్గురు మహాత్మ గంజహల్లి బడేసాహెబ్ స్వామి వారి 332వ ఉరుసు మహోత్సవం ఏర్పాట్లపై ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌ. డాక్టర్ బీవీ. జయనాగేశ్వర్ రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి భక్తులు, యాత్రికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, వెహికల్ పార్కింగ్, విద్యుత్ సరఫరా మరియు ఆలయ ప్రాంగణంలో తగిన లైట్ల ఏర్పాటు, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు, బ్యారికేడ్లు, పారిశుధ్యం, నడక మార్గాలు, నదీ ప్రాంతంలో భద్రతా చర్యలు, మరుగుదొడ్ల ఏర్పాటు, ఆర్టీసీ ప్రత్యేక బస్సుల ఏర్పాటు తదితర అంశాలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పండుగలు అత్యంత భక్తిశ్రద్ధలతో, భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఘనంగా నిర్వహించేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్, ఎండోమెంట్ ఈఓ, రూరల్ మరియు గోనెగండ్ల సీఐలు, ఎస్ఐ, ఎంఆర్ఓ, ఎంపీడీఓలు, విద్యుత్, ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్&బీ శాఖల అధికారులు, ఆర్టీసీ డీఎం, టీడీపీ మండల నాయకులు, గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి

కాకినాడ ఫిబ్రవరి 9 (పల్లె వెలుగు)

భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ డ. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సి.హెచ్ లోవరాజు, ఎం.గంగా సూరిబాబు సంయుక్తంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను విడుదల చేస్తామని చెప్పి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక మాట మార్చిందని ఆరోపించారు. ప్రస్తుతం విద్యాశాఖ మంత్రిగా ఉన్న నారా లోకేష్ యువగళం పాద యాత్రలో విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తాం, ఎటువంటి ఇబ్బందులు విద్యార్థులకు లేకుండా చేస్తామని చెప్పి ఇప్పుడు ఆ మాట ఏం చేశారని ప్రశ్నించారు. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా రూ. 7 వేల కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ పెండింగ్ లో ఉందని, ఈ పెండింగ్ బకాయిలు విడుదల చెయ్యక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు కట్టకపోతే ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థలు



విద్యార్థులను మిడ్, సెమిస్టర్ పరీక్షలకు హాజరవ్వనివ్వడం లేదని, ఫీజు కట్టిన వారికే హాల్ టికెట్స్ మంజూరు చేస్తామని విద్యార్థులను యాజమాన్యాలు భయబ్రాంతులకు గురిచేస్తున్నారని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు విడుదల చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఎస్.ఎఫ్.ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరహార దీక్షకు ప్రజా సంఘాల నాయకులు, ఎస్.ఎఫ్.ఐ మాజీ నాయకులు మద్దతు తెలిపారు. ముందుగా సిఐటీయూ జాతీయ ఉపాధ్యక్షురాలు బేబీ రాణి మాట్లాడుతూ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చెయ్యకుండా విద్యార్థులను ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. ఎస్.ఎఫ్.ఐ మాజీ నాయకులు పలివెల వీరబాబు మాట్లాడుతూ చరిత్రలో నిరహార దీక్షకు చాలా ప్రాముఖ్యత ఉందని నిరహార దీక్షలతో స్వతంత్రం వంటి ఎన్నో విషయాలను సాధించామని గుర్తుచేశారు. జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రెడ్డి మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ సభ్యులు పోరాటాలతో చాలా సమస్యలు పరిష్కారం చేసుకున్నారన్నారు. ఈ నిరహార దీక్షను సిఐటీయూ జిల్లా నాయకులు రాజ్ కుమార్, మలక వెంకటరమణ, జన విజ్ఞాన వేదిక జిల్లా నాయకులు రెడ్డి, ఏపీ.ఆర్.పీ.ఏ నాయకులు పూల దండలు వేసి ప్రారంభించారు. నిరహార దీక్షను కౌలు రైతులు సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.రాజశేఖర్, యు.టీ.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నగేష్ దీక్షలో పాల్గన్న సభ్యులకు నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్.ఎఫ్.ఐ పోరాటానికి తగిన ప్రతిఫలం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ జిల్లా, నగర నాయకులు సంజయ్, సత్యం, జై రామ్, రాజు, ఆదర్శ, గమినివేలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటాం

ఫిబ్రవరి 9 (పల్లె వెలుగు)

మామిడికుదురు 'ప్రభుత్వ బడిలో విద్యార్థులను చేర్పిద్దాం ఊరి బడిని కాపాడుకుందాం' పోస్టర్ను ఎంఇఒలు ఒ.వి.వి. శ్రీనివాస్, ఎం.వెంకన్నబాబు ఆవిష్కరించారు. సోమవారం మండల రిసోర్స్ కార్యాలయం వద్ద జరిగిన ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించడానికి యుటిఎఫ్ కృషి చేస్తుందన్నారు. తద్వారా ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కోశాధికారి సిహెచ్ కేశవరావు, మండల శాఖ అధ్యక్షులు జి.నాగేంద్రప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఎంఎం.వెంకటేశ్వర్రావు, స్టేట్ కౌన్సిలర్ కె.అరుణ జ్యోతి, జిల్లా కార్యవర్గ సభ్యురాలు వి.మహాలక్ష్మి, బి.పెద్దిరాజు, మొహిద్దీన్, ఎం.సత్యనారాయణ, టిఆర్కె.గణపతి పాల్గొన్నారు. ఆలమూరు మండలం లోని జొన్నాడ జడ్పీ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ ప్రచురించిన పోస్టర్, కరపత్రాలను ఎంఇఒలు బి.అప్పాజీ, ఎన్.రాజు ఆవిష్కరించారు. అలాగే పిఆర్సి అమలుపై యుటిఎఫ్ చేపట్టిన లక్ష పోస్టు కార్డుల ఉద్యమానికి సంబంధించిన కార్డులను ఉపాధ్యాయులకు అందజేశారు.ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడుకునే దుకు యుటిఎఫ్ చేస్తున్న కృషిని ఎంఇఒలు అభినందించారు. ఈ కార్యక్ర మంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు పుత్రకుమార్, నాయకులు నాగేశ్వరరావు, తదితరులు



పాల్గొన్నారు. ఉప్పలగుప్తం మండలంలోని గొల్లవిల్లి జడ్పి ఉన్నత పాఠశాలలో హెచ్ఎం జి.కనకదుర్గ అధ్యక్షతన ఉపాధ్యాయుల సమావేశం జరిగింది.

# మహిళా భద్రత అందరి భద్రత



సి బెళగల్ పల్లెవెలుగు ఫిబ్రవరి 9



సోమవారం పోలకల్ గ్రామంలో సి. బెలగల్ పోలీస్ స్టేషన్‌కు చెందిన సబ్ ఇన్‌స్పెక్టర్ వేను గోపాల్ రాజుఆధ్వర్యంలో ప్రజా అవగాహన కార్యక్రమం నిర్వహిశీచారుఈ కార్యక్రమంలో ముఖ్యంగా మహిళలపై జరుగుతున్న నేరాల నివారణ,రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన,భూ వివాదాల విషయంలో చట్టపరమైన పరిష్కార మార్గాలుఅనే అంశాలపై గ్రామ ప్రజలకు వివరంగా అవగాహన కల్పించబడింది.ఈ సందర్భంగా వేను గోపాల్ రాజు మాట్లాడుతూ, మహిళలపై నేరాలు జరిగితే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, బాధితులకు పోలీస్ శాఖ నుంచి పూర్తిస్థాయి సహాయం అందించబడుతుందని తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలి, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని సూచించారు.భూ వివాదాల విషయంలో గ్రామస్థులు చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకోకుండా రెవెన్యూ శాఖ మరియు పోలీస్ శాఖను సంప్రదించి సమస్యలను శాంతియుతంగా పరిష్కరించుకోవాలని తెలిపారు.ఈ అవగాహన కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# పచ్చని చెట్టు -గొడ్డలి పెట్టు!

-దశాబ్దాల నాటి చెట్లు కనుమరుగు

-మామూళ్ళ మత్తులో అటవీ శాఖ అధికారులు.

-ఆందోళనలో పర్యావరణ ప్రేమికులు.

హొళగుంద పల్లె వెలుగు ఫిబ్రవరి 09



పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంటే మరోవైపు కొన్నేండ్ల నుంచి ఆహ్లాదాన్ని, చల్లదనాన్ని పంచుతున్న చెట్లు గొడ్డలివేటుకు గురవుతున్నాయి. హొళగుందలో పచ్చని చెట్ల పై గొడ్డలి వేటు వేస్తూ భారీ చెట్లను నెలకొరిగిస్తుండడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సోమవారం రాజా నగర్ కాలనిలోని సుమారు వందేళ్లుగా ఉంటున్న ఓ భారీ వృక్షాన్ని కొందరు నరికివేయడం పై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అటవీ శాఖ అధికారులు సైతం మామూళ్ళ మత్తులో పడి చెట్టు నరికే వారికే సహకరిస్తున్నారన్న ఆరోపణలు వినబడుతున్నాయి. ఇప్పటికైనా చెట్లను నరికిన వ్యక్తులపై వాల్టా యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాల్సిన అవసరం అటవీ శాఖ అధికారులకు ఉంది. ఈ విషయం పై అటవీ శాఖ అధికారి విమల్ ను వివరణ కోరగా చెట్లు నరికిన వారిపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు.

# డ్రోన్ టెక్నాలజీతో బహుళ స్వయం ఉపాధి అవకాశాలు హనుమంతు సబ్ ఇన్స్పెక్టర్

పోరుమామిళ్ల ఫిబ్రవరి 9 (పల్లె వెలుగు)



ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ శ్యామ్యూల్ దేవిడ్ రాజ్ ఆధ్వర్యంలో విద్యార్థుల ప్రయోజనార్థం?. "డ్రోన్ టెక్నాలజీ" పై ఏడు రోజుల శిక్షణ కార్యక్రమం నేడు ప్రారంభించడం జరిగింది. ఈ శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన పోరుమామిళ్ల సబ్ ఇన్స్పెక్టర్ హనుమంతు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ డ్రోన్ టెక్నాలజీ వలన అనేక లాభాలున్నాయని, స్వయం ఉపాధి అవకాశాలు పొందవచ్చని తెలిపారు. డ్రోన్ టెక్నాలజీ శిక్షణను సద్వినియోగం చేసుకుని ఉపాధి అవకాశాల సృష్టికర్తలుగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎదగగాలని ఆకాంక్షించారు. కార్యక్రమ ముఖ్య అతిథి ఎస్సై హనుమంతును కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి శిక్షకులుగా ముంబైకి చెందిన ఎరిస్ ఆగ్రో లిమిటెడ్ కంపెనికి చెందిన రీజినల్ మేనేజర్ సురేష్ కుమార్, హశ్వంత్ రెడ్డి జూనియర్ మేనేజర్, శ్రీకాంత్ సీనియర్ ఆఫీసర్, డ్రోన్ పైలెట్ శ్రీ భార్గవ, బిజినెస్ డెవలప్మెంట్ అసోసియేట్ మణి పాల్గొని తొలిరోజు డ్రోన్ టెక్నాలజీ బేసిక్స్, ప్రాముఖ్యత, భవిష్యత్ అవకాశాలు మొదలైనవి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ప్రకాష్ రావు, అధ్యాపకులు డాక్టర్ శ్రీధర మూర్తి, డాక్టర్ సులోచన మరియు ఇతర అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయాలి

బేతంచెర్ల పల్లెవెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి 9):-

**విబి.రామ్.జి బిల్లును ఉపసంహరించుకోవాలి**

**భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)**



ఉపాధి కూలీలకు నష్టం చేసే విబి.జీ. రామ్.జి చట్టాన్ని రద్దుచేసి పాత చట్టాన్నే కొనసాగించాలని బేతంచర్ల పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి భార్గవ్.యన్నా, సహాయ కార్యదర్శి తాలూకా తిరుమలేష్ ల ఆధ్వర్యంలో నిరసన నిర్వహించి అనంతరం ఎంపీడీవో ఫజుల్ రెహమాన్, ఏపీవో విజయరాణి, డిప్యూటీ తాసిల్దార్ మారుతి, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ లకు వినతి పత్రం సమర్పించి అనంతరం మాట్లాడుతూ..బి.కే.యం.యు, సీపీఐ రాష్ట్ర సమితుల పిలుపులో భాగంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని, వికసిత్ భారత్ జి.రామ్.జి పథకం వల్ల రాష్ట్రాలపై గతంలో కంటే 30 శాతం అధిక భారం పడుతుందని, అందువల్ల ఉపాధి హామీ పనులు తగ్గుతాయని ఆవేదన వ్యక్తం చేశారు 2005 లో వచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం వల్ల రాష్ట్రాలపై 10 శాతమే భారం ఉండేదని, గ్రామీణ పేదలకు ఏడాదికి కుటుంబానికి రెండు వందల రోజుల ఉపాధి పనులు కల్పించాలని, కూలీలు పెరిగిన ధరలకు అనుగుణంగా 700 రూపాయలు చెల్లించాలని, ఉపాధి హామీలో యంత్రాలు, ట్రాక్టర్లను నిషేధించి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ పనులు లేని సమయంలో గ్రామీణ కష్టజీవులకు ఉపాధిని కల్పించేందుకు వీలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సరైన నిర్ణయం చేసి పాత చట్టాన్నే కొనసాగించాలని కొత్తగా తీసుకొచ్చిన వికసిత్ భారత్ జిరాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఉదయ్, సీపీఐ నాయకులు బాలు, మధు, రవి, ఖదీర్, గోపి, పెంచలయ్య, సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీల పొట్ట కొట్టే 'విబిజి రామ్ జీ' చట్టాన్ని రద్దు చేయాలి': సీపీఐ



మహానంది, పల్లె వెలుగు

గ్రామీణ ఉపాధి కూలీల పొట్ట కొట్టే 'విబిజి రామ్ జీ' చట్టాన్ని రద్దు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి సామేలు డిమాండ్ చేశారు. సోమవారం మహానంది మండలం తిమ్మాపురంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం ఎంపీడీవో మహబూబ్ దౌలా కు వినతి పత్రం అందజేశారు. సామేలు మాట్లాడుతూ..కేంద్రం తెచ్చిన విబిజి రాంజీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలన్నారు. కేంద్రమే 90 శాతం నిధులు భరించి, పాత చట్టాన్ని అమలు చేయాలని, 200 రోజులు పని దినాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కూలీలు పనిచేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.10 లక్షలు చేసే ఇవ్వాలని అన్నారు. అబ్బీపురంలోని చెంచులకు జాబ్ కార్డ్స్ ఇచ్చి పనులు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి చల్లా శ్రీనివాసులు, కార్యదర్శి చెంచు లక్ష్మయ్య,లక్ష్మీదేవి,శీను, చిన్నసత్తులు,జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల ప్రచారం

పల్లె వెలుగు



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన ప్రచారానికి తెరపడింది. నేటితో ప్రచార గడువు ముగియడంతో రాష్ట్రవ్యాప్తంగా మైకులు మూగబోయాయి. చివరి రోజుల అగ్రనేతలు అందరూ రంగంలోకి దిగి ప్రచారం చేశారు. ఈనెల 11న 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 12,930 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. ఎన్నికల కోసం 8,203 పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం సిద్ధం చేసింది. 13న ఓట్ల లెక్కింపు ఉంటుంది.

# దళితులపై దాడి చేసిన నిందితులను శిక్షించాలి

అమలాపురం, కొత్తపేట

కొత్తపేట మండలం గంటి గ్రామంలో దళితులపై దాడి చేసిన నిందితులను ఖఠినంగా శిక్షించాలని దళిత ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టరేట్ వద్ద దళిత, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. తొలుత గంటి గ్రామంలో పర్యటించిన దళిత, ప్రజా సంఘాల నాయకులు బాధితులను కలుసుకుని నాడు జరిగిన దాడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్ట రట్‌కు చేరుకున్న నాయకులు ధర్నా నిర్వహించారు. అనపంతరంఈ సందర్భంగా దళిత, బహుజన సంఘాల నాయకులు, కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాల్యాద్రి మాట్లాడుతూ జనవరి 2వ తేదీన నక్కా రామకల్యాణ్, కరుపోతు విశాల్, మానేపల్లి నానిబాబు సోడా షాపు వద్ద ఉన్న సమయంలో గ్రామ పెత్తందారులు కర్రి మణికంఠ, కర్రి పెద్దశ్రీను, కర్రి చిన్నశ్రీను, దేవుడు మహేష్, ఎగురోతూ శివ, కర్రి నాని, నాయుడు గణేష్, కర్రి రాము, కర్రిగోపి, దేవుడు శ్రీను, కర్రిశివ, పత్తి సాయి, కోడూరు రవి తదితరులు ఇనుప రాడ్లు, కర్రలతో ప్రాణహాని కలిగించేలా దాడికి పాల్పడ్డారని అన్నారు. తమను తాము రక్షించుకునేందుకు బాధితులు ప్రయత్నం చేశారని తెలిపారు. అయితే పోలీసులు మాత్రం తీవ్ర రక్తపు గాయాలతో ఉన్న దళిత యువకులను ఆసుపత్రికి తరలించాల్సింది పోయి ఎస్ఐ సురేంద్ర బాధితులనే నిందితులుగా చిత్రీకరించి జనవరి 2న రాత్రి 7 గంటలకు అక్రమంగా అరెస్టు చేశారని అన్నా రు. పైగా కొత్తపేట, ఆలమూరు పోలీస్ స్టేషన్లలో ఎస్ఐ సురేంద్ర, కానిస్టేబుళ్లు వీర్రాజు, సుధాకర్ బాధితులను అమానుషంగా హింసించారని అన్నారు. సిఐ ఆదేశాలతో వాటర్ బాటిల్‌లో మూత్రాన్ని పోసి బాధితులకు బలవంతంగా తాగించారని, ఇది మానవ హక్కుల ఉల్లంఘనకు దారి తీస్తుందన్నారు. బాధితుల తల్లిదండ్రులు జనవరి 3న ఎస్‌పికి ఫిర్యాదు చేసినా యువకులకు కనీస వైద్య చికిత్స అందించకుండా నిర్లక్ష్యం వహించారని అన్నారు. నిందితులకు సహకరిస్తూ దళిత యువకులపై వివక్ష చూపిస్తున్న ఎస్ఐ, సిఐ, డిఎస్‌పిల తీరుపై ఉన్నత స్థాయి విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. దళిత యువకులపై దాడి చేసిన నిందితు లపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ చట్టం, హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. జరిగిన సంఘటపై న్యాయ విచారణ జరిపించాలని, బాధితులను కస్టోడియల్ టార్చర్‌కు పాల్పడిన ఎస్ఐ, సిఐలను సస్పెండ్ చేయాలని, ఏకపక్షంగా వ్యవ హరించిన కొత్తపేట డిఎస్‌పి



సుంకర మురళీ మోహన్‌ను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఎస్‌పి రాహుల్ మీనాకు ప్రజా సంఘాల నాయకులు వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో న్యాయవాది మర్రి బాబ్జి, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కరవతి సుబ్బారావు, ఎరుకుల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మోహనకుమార్ ధర్మా, ఎపి స్టేట్ బిసి, ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ హక్కుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్‌వి ప్రసాద్, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వ రరావు, విసికె పార్టీ రాష్ట్ర కార్యదర్శి బొంతు రమణ, కెవిపిఎస్ జిల్లా కన్వీనర్ శెట్టిబత్తుల తులసిరావు, గోగి మురళీ, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మత జాతీయవాదం భారత్‌కు మేలు చేసేనా

పల్లెవెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి 9):-

'పాకిస్థాన్ తన ముస్లిమేతర పౌరులను ఎంతగా దురవస్థలకు గురి చేసినా మనం మన మైనారిటీ మతస్థులపట్ల నాగరిక రీతిలో వ్యవహరించాలి. మన అల్పసంఖ్యాక వర్గాలకు పూర్తి భద్రత కల్పించి, ఒక ప్రజాస్వామిక రాజ్యంలో పౌరులకు ఉండే హక్కులు అన్నిటినీ మన ముస్లిం మైనారిటీలకు ఇవ్వాలి' 1947 అక్టోబర్ 15న ముఖ్యమంత్రులకు రాసిన లేఖలో ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ ఉద్ఘాటించిన మాటలవి. లౌకికవాదం, మైనారిటీలకు సమానహక్కుల విషయంలో నెహ్రూ నిబద్ధతకు కాంగ్రెస్ పార్టీలోనే సంపూర్ణ ఆమోదం లేదు. స్వతంత్ర భారతదేశ తొలి సంవత్సరాలలోనూ, ఆ తరువాత తన జీవిత పర్యంతం కాంగ్రెస్‌లోనూ, విశాల భారతీయ సమాజంలోనూ మితవాద హిందూ శక్తుల ప్రభావాన్ని సమర్థంగా ప్రతిఘటించేందుకు ప్రధాని నెహ్రూ నిరంతరం కృషి చేశారు. ఆయన పార్టీ ప్రస్తుత అవతారమైన భారతీయ జనతా పార్టీ తమ ప్రభావ ప్రాబల్యాలను పెంచుకున్నాయి. దేశ విభజన అనంతరం భారత్ లౌకికవాద రాజ్యాంగాన్ని రూపొందించుకుని బహుళత్వ, సమ్మిళిత భారతదేశ నిర్మాణాన్ని లక్ష్యంగా ఔదలదాల్చింది. దేశ పాలనా వ్యవహారాలు మత ప్రమేయం లేకుండా జరిగేందుకు తొలి ప్రధాని నెహ్రూ సుస్థిర పునాదులు వేశారు. అయితే మతాన్ని రాజ్య వ్యవహారాలతో మిళితం చేసిన మార్గాన్ని అనుసరించిన పాకిస్థాన్‌కు భారత్ ఇప్పుడు ఆ విషయంలో చేరువవుతోంది!ఈ మెజారిటీవాద ధోరణి ప్రస్తుత పాలకపక్షం వ్యవహారాలలో స్పష్టంగా కనిపిస్తోంది. గత మూడు సార్వత్రక ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ తరఫున లోక్‌సభకు ఎన్నికైన 800 మందికి పైగా ప్రజా ప్రతినిధులలో ముస్లిం మతస్థులు ఒక్కరూ లేరు! నరేంద్ర మోదీ, అమిత్ షాల నాయకత్వంలో బీజేపీ హిందూ ఓటు బ్యాంకును సృష్టించుకోవడంలో చాలావరకు సఫలమయింది. హిందూ ఓటర్ల మద్దతు ఆధారంగా తరచూ ఎన్నికలలో విజయాలు సాధిస్తోంది. హిందువులకే ప్రథమ ప్రాధాన్యమిచ్చే ముస్లింలను (అప్పుడప్పుడూ భారతీయ క్రైస్తవులను కూడా) పలు విధాలా వేధింపులకు గురిచేస్తోంది. ముస్లింలు ఒకప్పుడు కేంద్ర కేబినెట్‌లో ప్రధాన మంత్రిత్వశాఖలకు సారథ్యం వహించారు. దౌత్య శ్రేణులకు, గూఢచార వర్గాలకు నాయకత్వం వహించారు. భారత ప్రధాన న్యాయమూర్తులుగా దేశ న్యాయపాలనను నిర్దేశించారు. భారత వాయుసేనకు అధినేతలుగా ఉన్నారు. ఇటీవలి కాలంలో అంటే 2014కు పూర్వం నరేంద్ర మోదీ స్వరాష్ట్రమైన గుజరాత్‌లో రెండు నగరాలు పార్లమెంటులో తమ ప్రతినిధులుగా ముస్లింలను ఎన్నుకున్నాయి. మరి ఇప్పుడో? మన ప్రజా జీవితంలో ప్రముఖ స్థానాలలో ఉన్నవారిలో ఒక్క ముస్లిం కూడా లేడు. కాయ కష్టంతో బతికే ముస్లింలను నిత్యం అనేక విధాలుగా అవమానిస్తున్నారు. ముస్లింల భారతీయ పౌరసత్వాన్ని ప్రశ్నిస్తున్నారు వారి దేశభక్తిని శంకిస్తున్నారు. వారిని లక్ష్యంగా చేసుకుని హింసాకాండకు పాల్పడుతున్నారు. చట్టాన్ని తమ చేతుల్లోకి తీసుకుని మూకదాడులు చేస్తున్నారు. న్యాయవిరుద్ధంగా ముస్లింల గృహాలను కూల్చివేస్తున్నారు. లౌకికవాద, బహుళత్వ, సమ్మిళిత ప్రజాస్వామ్యమే భారత్ భావన హృదయం. అయితే పాకిస్థాన్‌కు పునాది అయిన మత జాతీయవాదం ప్రాతిపదికను ప్రాథమికంగా ప్రతిబింబించే ఆధిపత్యవాద రాజ్యంగా భారత్‌ను రూపొందించేందుకు బీజేపీ శ్రేణులు ప్రయత్నిస్తున్నాయి. జాతి జీవనంలోని వివిధ రంగాలలో ఇది ప్రతీకాత్మకంగాను, ఆచరణాత్మకంగాను కనిపిస్తోంది. పాలకపక్షం మాటలు, చేతలు ఆ లక్ష్య పరిపూర్తిని మరింత త్వరితం చేసేవిగా ఉన్నాయి. హిందూ మెజారిటీవాదం మే 2014 నుంచే ప్రారంభం కాలేదు. దానికి సుదీర్ఘ చరిత్ర ఉన్నది. 19వ శతాబ్దిలో హిందూ మిషనరీ సొసైటీల కార్యకలాపాలు, 20వ శతాబ్దిలో హిందూ మహాసభ రాజకీయాలు, 1925లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఆవిర్భావం ఆ చరిత్రలో భాగాలే. రాజ్య వ్యవహారాలలో మత ప్రమేయం లేకుండా ఉండేందుకు నెహ్రూ నిరంతరం అప్రమత్తంగా ఉండేవారు. అయితే ఆయన మనవడు రాజీవ్‌గాంధీ షా బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఫలితంగా ఉత్పన్నమైన సంక్లిష్ట రాజకీయ పరిస్థితులలో అనుసరించిన విధానాలు హిందూత్వ శక్తుల ప్రభావశీలత పెరుగుదలకు ఆలంబన అయ్యాయి. పాలనా వ్యవహారాలను మత ప్రాతిపదికన నడపడంతో ముస్లిం మత తీవ్రవాదుల కంటే హిందూ మత తీవ్రవాదులు ఎక్కువగా లబ్ధి పొందారు. రాజీవ్ ప్రభుత్వం అయోధ్యలోని వివాదాస్పద బాబ్రీ మసీదు తాళాలు తెరవడంతో ఆ మసీదును కూల్చివేసి దాని స్థానంలో రామాలయాన్ని నిర్మించేందుకు సంఘ్ పరివార్ దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని ప్రారంభించింది. 1984 సార్వత్రక ఎన్నికలలో కేవలం రెండే రెండు స్థానాలలో గెలిచిన బీజేపీ దశాబ్దంన్నర కాలంలో దేశంలో అగ్రగామి జాతీయ రాజకీయ పక్షంగా ఆవిర్భవించింది. బీజేపీ ప్రథమ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి పాలనా శైలిలో మెజారిటీవాద ప్రేరణలు ఉండేవి కావు. ఆయన పార్టీ అనేక సంకీర్ణ భాగస్వామ్య పక్షాలతో కలిసి పనిచేయవలసి ఉండడంతో ఆయన సంయమనంతో వ్యవహరించేవారు. సార్వత్రక ఎన్నికలలో వరుసగా రెండుసార్లు మంచి మెజారిటీతో విజయం సాధించిన బీజేపీ రెండో ప్రధానమంత్రి, మూడోసారి సాధారణ మెజారిటీని సాధించుకోలేకపోయినప్పటికీ పాలనా వ్యవహారాలలో 'హిందువులకే ప్రథమ ప్రాధాన్యం అజెండా'ను అమలుపరుస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రథమ కుటుంబంలోని ప్రస్తుత తరం నాయకుల కంటే బీజేపీ అగ్రనాయక ద్వయం నరేంద్రమోదీ, అమిత్ షాలే మరింతగా సైద్ధాంతిక నిబద్ధులు. అంతేకాదు, అధికారాన్ని గెలుచుకోవడం పైన, గెలుచుకున్న అధికారాన్ని నిలబెట్టుకోవడం పైన కాంగ్రెస్ నేతల కంటే వీరే ఎక్కువ దృష్టి పెడుతున్నారు. మోదీషా ద్వయంతో పోలిస్తే రాజకీయాలలో రాహుల్, ప్రియాంకల ఆసక్తి, నిమగ్నత అస్థిరమైనది, అవ్యవస్థితమైనది. కాంగ్రెస్ కృశించి, క్షీణించిపోతుండగా, సంఘ్ పరివార్ ప్రభావ ప్రాబల్యాలు క్రమంగా పెరిగాయి, మరింతగా బలీయమవుతూ విస్తరిస్తున్నాయి. భారతదేశ నడుస్తున్న చరిత్రలో సువ్యక్తమవుతున్నది 'నాగరికతా పునరుజ్జీవనమే'నని హిందూ మితవాద సైద్ధాంతికులు తరచూ పెద్ద పెట్టున వాదిస్తున్నారు. ఈ వాదనలో ఇసుమంత సత్యం కూడా లేదు. భారతీయ కళలు, సంగీతం లేదా తాత్త్విక చింతనా ధోరణులు మహోన్నతమైనవి. వాటిని సమకాలీన ప్రపంచ సమస్యల పరిష్కారానికి వాటిని మరింత ఉపయుక్తంగా చేసే విషయంలో సంఘ్ పరివార్‌కు ఎటువంటి శ్రద్ధ లేదు. వారి శ్రద్ధాసక్తులు వేరే విషయాలలో ఉన్నాయి. హిందువులు కాని ఇతర





భారతీయులు, ముఖ్యంగా ముస్లింల కంటే హిందువులే సమస్త జీవన రంగాలలోను అన్ని విధాల ఆధిక్యులు అన్న విషయాన్ని పదే పదే ప్రకటించడంపైన మాత్రమే శ్రద్ధ చూపుతున్నారు. నిజానికి మనం ఇప్పుడు చూస్తున్నది నాగరికతా పునరుజ్జీవనం కాదు. హిందూత్వ అజెండా ప్రేరేపిత కార్యాచరణే. నడుస్తున్న కాలంలో, మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈ 2026లో భారత్ ఒక హిందూ పాకిస్థాన్‌గా ప్రభవించే సూచనలు సర్వత్రా కనిపిస్తున్నాయి. ఈ పరిణామాన్ని నివారించడం సాధ్యమవుతుందా? లౌకిక, మతపరమైనది కాని రాజ్యవ్యవస్థ భవిష్యత్తులో భద్రంగా వర్ధిల్లుతుందా? సమాధానాలు చెప్పడం అసాధ్యమైన ప్రశ్నలివి. అయితే ఇతర దేశాల అనుభవాలను పరిశీలించినప్పుడు మత విశ్వాసాలను రాజ్య వ్యవహారాలతో మిళితం చేయడమనేది ఎక్కడా సత్ఫలితాలనివ్వలేదని స్పష్టమవుతుంది. పాకిస్థాన్ తన అస్తిత్వానికి ఇస్లాంను కేంద్రంగా చేసుకున్నది. ఇది ఆ దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజాస్వామ్య పాలనా పురోగతికి తీవ్ర విఘాతం కలిగిస్తోంది. లౌకికవాద ఆదర్శాలు పునాదిగా ప్రభవించిన బంగ్లాదేశ్ ఆ ఆదర్శాలను త్యజించింది. ఫలితంగా సంక్షోభంపాలై పలు విధాలా నష్టపోతోంది. ఒక అభివృద్ధి చెందిన దేశంగా వర్ధిల్లేందుకు ఆవశ్యకమైన ఆర్థిక, సాంస్కృతిక వనరులు ఇరాన్‌కు ఉన్నాయి. అయితే 1979లో మత ఛాందసవాద అయతొల్లాలు అధికారంలోకి వచ్చిన తరువాత ఆ దేశ ప్రజల ఆశలు, ఆకాంక్షలు వమ్మయిపోయాయి. మెజారిటీవాద పాలనతో నష్టపోయింది ఇస్లామిక్ దేశాలు మాత్రమే కాదు. 1970ల్లో శ్రీలంక వివిధ రంగాలలో భారత్ కంటే ముందంజలో ఉండేది. బౌద్ధ మతస్థులు అయిన సింహళ ప్రజల జాత్యహంకారం పెచ్చురిల్లి అంతర్యుద్ధానికి దారితీయకుండా ఉన్నట్టయితే కొలంబో, క్యాండీ ఇప్పుడు బెంగళూరు, హైదరాబాద్ వలే అధునాతన ఐటీ విప్లవానికి కేంద్రాలుగా వర్ధిల్లుతుండేవి. హిందూత్వవాదులు అమితంగా అభిమానించే ఇజ్రాయెల్ తన యుద్ధ నేరాలతో ప్రపంచ వ్యవస్థలో ఒక అంటరానిదేశంగా అయిపోతోంది. ఆధునిక జుడాయిజంలోని ప్రగతి నిరోధక ధోరణుల వల్లే ఇజ్రాయెల్ పెడదోవ పట్టి ప్రపంచ శాంతికి విఘాతం కలిగిస్తోంది. ఒక జాతి అస్తిత్వానికి ముల్లాలు, పూజారులు, సాధువులు, రబ్బీల అభిమతాలకు అనుగుణంగా చట్టాలు, విధానాల రూపకల్పన; రాజ్యాంగ వ్యవస్థల, సంస్థల నిర్మాణం మహా ప్రమాదకరమైన ఫలితాలకు మాత్రమే దారితీస్తాయి. సున్నీ ముస్లింలు, షియా మహమ్మదీయులు, బౌద్ధ మతస్థులు, చివరకు యూదు ధర్మ అనుయాయులు అధికసంఖ్యాకులుగా ఉన్న దేశాలు ఆ దుష్ఫలితాలను చవి చూశాయి. హిందువులు కూడా అటువంటి మతజాతీయ బాటలో నడిస్తే వారికి ఈ నియమం నుంచి మినహాయింపు ఉండదు.

పల్లె వెలుగు
అవినీతిపై నిఘా
RNI-APTEL/2012/46499



# ముదురుతున్న ఫెవికాల్ బంధం!

**పల్లెవెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి 9):-**
ఆంధ్రప్రదేశ్‌లో ఇంకా మొదలవలేదేమిటా అని అనుకుంటున్నామో లేదో మొదలెట్టేశారు. రాయలసీమకు అన్యాయం జరుగుతోందనీ, సీమ ఎడారి అవుతోందనీ కొన్ని గొంతులు ఆనవాయితీ ప్రకారం నిందించడం మొదలెట్టాయి. ఆ కుటుంబం అధికారంలో ఉంటే సీమ పచ్చగా మారిపోతుంది. అధికారం పోగానే సీమ ఎడారి అయిపోతుంది. రాష్ట్రంలోని ఇతర ప్రాంతాలలో కులాల కుంపట్లు రాజుకుంటున్నాయి. ఇది కూడా ఆ కుటుంబం అధికారంలో లేనప్పుడే. రాయలసీమ ఎత్తిపోతల పథకాన్ని వెంటనే ప్రారంభించకపోతే సీమ ఏమైపోవాలి అంటూ వైసీపీ ఆధ్వర్యంలో రెండు రోజుల క్రితం కర్నూలులో ఒక సభ నిర్వహించారు. ఎన్జీటీ ఆదేశాల వల్ల ఈ పథకం 2020లో జగన్మోహన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడే ఆగిపోయింది. ఆ తర్వాత నాలుగేళ్లపాటు అధికారంలో ఉన్నప్పటికీ జగన్‌రెడ్డి దాని గురించి పట్టించుకోలేదు. ఇప్పుడు అధికారం కోల్పోగానే ఆ పథకం గుర్తుకు వచ్చింది. ఇంకేముందీ, ఆ కుటుంబం కోసం పనిచేసే కొంత మంది రాయలసీమ మోతుబరులు స్వరాలు సవరించుకుంటున్నారు. సీమకు అన్యాయం చేస్తారా? అంటూ గొంతు విప్పే పనిలో ఉన్నారు. ఇక్కడ కీలకమైన మరో అంశం కూడా ఉంది. జగన్‌రెడ్డి కోసం రాయలసీమకు చెందిన మోతుబరులే కాకుండా తెలంగాణకు చెందిన బీఆర్‌ఎస్ కూడా పనిచేస్తుంటుంది. రాయలసీమ ఎత్తిపోతల పథకం చేపట్టడం ద్వారా కృష్ణా జలాలను అక్రమంగా తరలించుకుపోతున్నారని భారత రాష్ట్ర సమితి గతంలో విమర్శించింది. ఇప్పుడు రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్‌రెడ్డి కూడబలుక్కొని తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైసీపీ నిర్వహించిన పోరుబాట గురించి భారత రాష్ట్రసమితి పట్టించుకోలేదు. తెలంగాణకు ద్రోహం చేయాలనుకోవడం ఏమిటి? అని జగన్‌రెడ్డిని నిలదీయలేదు. తెలుగుదేశం పార్టీ లేదా మరో పార్టీ ఈ పని చేసి ఉంటే బీఆర్‌ఎస్ నాయకులు నోటికి పనిచెప్పేవారు. కేసీఆర్ పత్రికలో గుండెలు బాదుకొనేవారు. వైసీపీ నిర్వహించిన సభ గురించి కేసీఆర్ పత్రికలో ఒక్క వార్త కూడా రాయలేదు. ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ ఏ కార్యక్రమాన్ని చేపట్టినా తెలంగాణ ఎడిషన్‌లో కూడా ప్రముఖంగా ప్రచురించే జగన్‌రెడ్డి రోత మీడియాలో కూడా ఈ వార్త కనిపించలేదు. అంటే ఆంధ్రప్రదేశ్‌లో తాము చేసే రాజకీయాల వల్ల తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు ఇబ్బంది కలగకూడదు అని జగన్ అండ్ కో భావిస్తున్నారన్నమాట! అదే సమయంలో ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డి తన రాజకీయ ప్రయోజనం కోసం చేపట్టే కార్యక్రమాలను కేసీఆర్ సొంత మీడియా కప్పిపెడుతోంది. అంటే తెలంగాణ ప్రయోజనాల కన్నా జగన్‌రెడ్డి ప్రయోజనాలే కేసీఆర్ అండ్ కోకు ముఖ్యమని అర్థమవుతోంది. తమ రాజకీయ ప్రత్యర్థులు అధికారంలో ఉన్నప్పుడే అటు జగన్‌రెడ్డికి గానీ, ఇటు కేసీఆర్‌కు గానీ తమ ప్రాంత ప్రయోజనాలు గుర్తుకొస్తాయి. వారు అధికారంలో ఉంటే మాత్రం తమ ప్రాంత ప్రయోజనాలు పట్టవన్నమాట! రాయలసీమ ఎత్తిపోతల పథకం కోసం ఆందోళన మొదలెట్టిన జగన్‌రెడ్డిని కేసీఆర్ అండ్ కో పల్లెత్తు మాట అనకపోవడానికి కారణం ఏమిటి? చంద్రబాబును తిడుతున్నట్టుగా జగన్‌రెడ్డిని తెలంగాణ ద్రోహి అని ఒక్క రోజైనా విమర్శించారా? నిజానికి రాయలసీమ ఎత్తిపోతల పథకం వల్ల శ్రీశైలం జలాల్లో తెలంగాణకు నష్టం జరిగే అవకాశం ఉంది. చంద్రబాబు ప్రతిపాదిస్తున్న నల్లమలసాగర్ వల్ల తెలంగాణకు కలిగే నష్టం ఏమీ ఉండదంటున్నారు. పోలవరం నుంచి సముద్రంలో కలిసే వరద జలాలను వినియోగించుకోవడానికే నల్లమలసాగర్‌ను చంద్రబాబు ప్రతిపాదించారు. అయినా గోదావరి జలాలను అక్రమంగా తరలించుకుపోతారా అని బీఆర్‌ఎస్ నాయకులు విమర్శిస్తున్నారు. సముద్రంలో కలిసే జలాలను వాడుకుంటే తప్పేమిటి? అని కేంద్ర జల సంఘం చైర్మన్ కూడా ప్రశ్నించడం గమనార్హం. నీళ్ల రాజకీయాలు తెలుగునాట ఎప్పటి నుంచో ఉన్నాయి. ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రాయలసీమ కోసం తెలుగు గంగ ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టగా, మిగులు జలాల ఆధారంగా కాకుండా నికర జలాల ఆధారంగానే ఆ పథకాన్ని చేపట్టాలని వైఎస్ రాజశేఖరరెడ్డి అప్పట్లో నానా యాగీ చేశారు. అప్పటి నుంచి ఆ కుటుంబానికి అధికారం దూరం కాగానే రాయలసీమతో పాటు కులాల కుంపట్లు గుర్తుకు వస్తాయి. తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత గోదావరి జలాలను సద్వినియోగం చేసుకోవడం కోసం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారు. దీనిపై ఆంధ్రప్రదేశ్‌లో అధికారంలో ఉన్న చంద్రబాబు గానీ, జగన్‌రెడ్డి గానీ అభ్యంతరం చెప్పలేదు. ఎందుకంటే, దుమ్ముగూడెం తర్వాత దిగువకు ప్రవహించే




గోదావరి జలాల ఆధారంగానే పోలవరం నిర్మితమవుతోంది. ఛత్తీస్‌గఢ్, ఒడిశా నుంచి వచ్చే ఈ వరద జలాలను తెలంగాణ వినియోగించుకోలేదు. వినియోగించుకున్నా పోలవరం ప్రాజెక్టుకు ఇబ్బంది లేదు. ఎందుకంటే ప్రతి ఏటా కొన్ని లక్షల క్యూసెక్కుల నీరు గోదావరి దిగువన సముద్రంలో కలుస్తుంది. అయినా ఇటు కేసీఆర్, అటు జగన్‌రెడ్డి అధికారం కోల్పోయినందున నీటి రాజకీయాలకు తెరలేపారు. తెలంగాణ ప్రజల దృష్టిలో చంద్రబాబును దోషిగా చిత్రీకరించాలని కేసీఆర్, రాయలసీమ ప్రజల దృష్టిలో చంద్రబాబును ద్రోహిగా చిత్రీకరించాలని జగన్‌రెడ్డి ఎత్తుగడలు సిద్ధం చేసుకొని పరస్పర సహకారంతో అమలు చేస్తున్నారు. తెలంగాణలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మధ్య వైరం ముదురుతుండగా.. ఆంధ్రప్రదేశ్‌లో చంద్రబాబు, జగన్‌రెడ్డి మధ్య మొదటి నుంచీ వైరం ఉంది. ఈ క్రమంలో తమ ప్రత్యర్థులను ఉమ్మడిగా ఎదుర్కోవాలని కేసీఆర్, జగన్‌రెడ్డి నిర్ణయించుకున్నారు. ఈ రెండు పార్టీలకూ చెందిన సోషల్ మీడియా విభాగాలు కూడా కలసికట్టుగా పనిచేస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో జగన్‌రెడ్డికి మద్దతుగా బీఆర్‌ఎస్ సోషల్ మీడియా కార్యకర్తలు రంగంలోకి దిగుతున్నారు. తెలంగాణలో కేసీఆర్‌కు కష్టం వస్తే వైసీపీ సోషల్ మీడియా రక్షణగా నిలబడుతోంది. రాజకీయ ప్రత్యర్థులపై ఉమ్మడిగా దాడి చేస్తున్నారు. తెలంగాణ రాజకీయాలతో చంద్రబాబుకు ఏమి పని అని ప్రశ్నిస్తున్న కేసీఆర్ అండ్ కో, ఆంధ్రప్రదేశ్ రాజకీయాలలో ఎందుకు వేలుపెడుతున్నారో వారికే తెలియాలి. తెలంగాణలో జల రాజకీయాలను బీఆర్‌ఎస్ ముమ్మరం చేయగా, రాయలసీమ హక్కుల పేరిట జల రాజకీయాలకు వైసీపీ తెరలేపింది. రాజకీయంగా కష్టం వచ్చినప్పుడల్లా తెలంగాణను రక్షణ కవచంగా కేసీఆర్ అండ్ కో ఎలా వాడుకొనే ప్రయత్నం చేస్తున్నారో ఆంధ్రప్రదేశ్‌లో అధికారం పోగానే వైఎస్ కుటుంబం కూడా రాయలసీమను అలా రక్షణ కవచంగా వాడుకుంటూ వస్తోంది. ఇద్దరిదీ ఒకే దారి. కాపులను దూరం చేయడమే లక్ష్యం! ఆంధ్రప్రదేశ్‌లో అధికార మార్పిడి జరిగి ఏడాదిన్నర అయినందున జగన్‌రెడ్డి తన వద్ద ఉన్న అస్త్రశస్త్రాలకు పదునుపెడుతున్నారు. రాయలసీమ ప్రజలను రెచ్చగొట్టడం కోసం స్కెచ్ సిద్ధం చేస్తూనే మిగతా జిల్లాలలో కులాల కుంపట్లను రాజేయడం మొదలుపెట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కమ్మ కాపు కులాల మధ్య విద్వేష బీజాలు నాటింది కూడా ఆ కుటుంబమే. దాదాపు మూడున్నర దశాబ్దాల తర్వాత ఈ రెండు కులాలవారూ ఒకే రాజకీయ వేదిక పంచుకుంటున్నారు. సహజంగానే ఇది జగన్‌రెడ్డి కడుపు మంటకు కారణం అవుతోంది. కమ్మకాపులది డెడ్లీ కాంబినేషన్. ఈ కాంబినేషన్‌కు ఇప్పుడు బీసీలు, మాదిగలు, ముస్లింలు జత కలిశారు. దీంతో ఆంధ్రప్రదేశ్‌లో కూటమి బలమైన రాజకీయ వేదికగా రూపొందింది. ఈ కారణంగా గత ఎన్నికల్లో కూటమి 164 సీట్లలో గెలుపొందింది. అది కూడా భారీ మెజారిటీలతో. కమ్మకాపులు కలవకుండా ఇప్పటిదాకా అడ్డుకుంటూ వచ్చారు. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు చోటుచేసుకున్న అరాచకాలను గమనించిన జనసేనాని పవన్ కల్యాణ్ పరిణతి ప్రదర్శించి తెలుగుదేశం పార్టీతో చేతులు కలిపారు. పవన్ కల్యాణ్ తెలుగుదేశంతో జట్టు కట్టకుండా అడ్డుకోవడం కోసం ఎన్నికలకు ముందు జగన్‌రెడ్డి చెయ్యని ప్రయత్నం లేదు. ఆ ప్రయత్నాలు ఏవీ ఫలించలేదు. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమిలో విభేదాలు రాకపోతాయా అని ఏడాదిన్నరగా ఎదురుచూశారు. అలాంటి సంకేతాలు కనిపించకపోగా కనీసం మరో పదిహేనేళ్లపాటు కూటమి ఐక్యంగా ఉంటుందని, రాష్ట్ర భవిష్యత్ కోసం అది అవసరమని పవన్ కల్యాణ్ పదే పదే ప్రకటిస్తున్నారు. దీంతో కాపులను పవన్ కల్యాణ్ నుంచి దూరం చేయడానికి జగన్ అండ్ కో వ్యూహ రచనకు శ్రీకారం చుట్టారు. కాపులు పవన్ కల్యాణ్‌కు దూరమైతే కూటమి దానంతట అదే బలహీనపడుతుందన్నది వారి అభిప్రాయం. తమ వ్యూహాన్ని అమలుచేయడానికి అనువైన సమయం కోసం ఎదురుచూస్తూ వచ్చారు. అంబటి రాంబాబు రూపంలో అటువంటి అవకాశం వచ్చిందని భావించి తమ వ్యూహాన్ని అమలుచేయడం మొదలెట్టారు. రాజశేఖరరెడ్డి శిష్యుడిగా రాజకీయాల్లోకి వచ్చిన అంబటి రాంబాబు 1989లో మొదటిసారి ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన తనను తాను కాపు నాయకుడిగా ఎప్పుడూ ప్రకటించుకోలేదు. కాపు జాతి కోసం తాను రాజకీయాల్లోకి రాలేదని, తాను కాపు నాయకుడిని కాదని ఆయనే స్వయంగా ప్రకటించుకున్నారు కూడా. తన ముగ్గురు కుమార్తెలలో ఇద్దరికి కమ్మ సామాజికవర్గానికి చెందిన వారితో వియ్యం అందుకున్నారు. వాస్తవ నేపథ్యం ఇది కాగా, జగన్ అండ్ కో ఇప్పుడు అకస్మాత్తుగా రాంబాబును కాపు నాయకుడిగా మార్చివేశారు. నాలుగు రోజుల క్రితం అంబటి రాంబాబు ముఖ్యమంత్రి చంద్రబాబును పరుష పదజాలంతో దూషించారు. ప్రతిగా తెలుగుదేశం పార్టీకి చెందినవారు అంబటి రాంబాబు ఇంటిపై దాడి చేశారు. నిజానికి ఇది తెలుగుదేశం పార్టీ సంస్కృతి కాదు. అయితే జగన్‌రెడ్డి పాలనలో ఇలాంటి దాడులు పరిపాటిగా ఉండేవి. నాటి దాడుల బాధితులు ఇప్పుడు ప్రతీకారం తీర్చుకోవడం కోసం ఎదురుచూస్తున్నారు.(ఈ కారణంగానే గతంలో అడ్డగోలుగా ప్రవర్తించిన వారిపై ఇంకెప్పుడు చర్యలు తీసుకుంటారు? మీకు చేతకాదా? అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబును నిలదీస్తున్నారు. ప్రస్తుతం చంద్రబాబుది విచిత్రమైన పరిస్థితి. ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్న కార్యకర్తలను సంతృప్తిపరచడానికి చట్టవిరుద్ధమైన చర్యలను అనుమతించలేని స్వభావం ఆయనది. దీంతో ఇటు కార్యకర్తలను సంతృప్తిపరచలేక, అటు చట్టవిరుద్ధ పోకడలను అనుమతించలేక చంద్రబాబు నలిగిపోతున్నారు. వైసీపీ నాయకులు ప్రవర్తించినట్టుగానే తెలుగుదేశం నాయకులు కూడా ప్రవర్తిస్తున్నారన్న అపవాదును మూటగట్టుకోవడానికి ఆయన ఇష్టపడటం లేదు. ఈ కారణంగానే అంబటి రాంబాబు, జోగి రమేశ్ ఇళ్లపై దాడులు చేసిన వారిపై కేసులు కట్టించి అరెస్టు చేయించారు. జగన్‌రెడ్డి హయాంలో అరెస్టుల సంగతి దేవుడెరుగు, కనీసం కేసులు కూడా ఉండేవి కావు. 'ముఖ్యమంత్రిగా ఉన్న నన్ను తిడితే మా వాళ్లకు బీపీ పెరిగి ఎక్కడైనా చిన్న చిన్న సంఘటనలు జరుగుతాయి. అందులో ఏముంది?' అని సీఎంగా ఉన్నప్పుడు జగన్‌రెడ్డి సమర్థించుకొనేవారు. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబును 'ల'కారాలతో దూషించినందున తెలుగుదేశం కార్యకర్తలకు కూడా బీపీ పెరిగి ఉంటుందని జగన్‌రెడ్డి సరిపెట్టుకోవడం లేదు. అలా సరిపెట్టుకోవాలనుకోవడం కూడా సరికాదు. దాడుల సంస్కృతిని ఖండించాల్సిందే. అయితే ఈ మొత్తం వ్యవహారంలో కులం కార్డును తెరపైకి తేవడం విశేషం. గతంలో కాంగ్రెస్ నాయకుడిగా, ఇప్పుడు వైసీపీ నాయకుడిగా చలామణి అవుతున్న అంబటి రాంబాబును ఉన్నపళంగా కాపు నాయకుడిగా మార్చిపడేశారు. దాడి జరిగిన వెంటనే కాపు నాయకుడిపై దాడి చేశారు అంటూ శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు వైసీపీ నాయకులు కొత్త పల్లవి అందుకున్నారు. కుట్రలు, కుతంత్రాలు, కపట నాటకాలను జగన్‌రెడ్డి పకడ్బందీగా అమలు చేస్తున్నారు అనడానికి కాపు కులం కార్డును తెరపైకి తేవడం నిదర్శనం. తాను అధికారంలో ఉన్నప్పుడు ఇదే అంబటి రాంబాబు, పేర్ని నాని వంటి కాపు సామాజిక వర్గానికి చెందిన వారితో కలసి జనసేనాని పవన్ కల్యాణ్‌తో పాటు కాపులను తిట్టించేవారు. కాపులను మురికి తిట్లతో అవమానించారు. ఇప్పుడు అవన్నీ మరచిపోయి తన రాజకీయ ప్రయోజనాల కోసం కాపు కార్డును ఆశ్రయించారు. రిమాండ్ ఖైదీగా రాజమండ్రి జైలులో ఉన్న అంబటి రాంబాబును పరామర్శించడానికి కాపు ప్రతినిధులను పంపిస్తున్నారు. గత ఎన్నికలకు ముందు, పిఠాపురంలో పవన్ కల్యాణ్‌ను ఓడించలేకపోతే పేరు మార్చుకుంటానని ప్రకటించిన ముద్రగడ పద్మనాభం అన్నట్టుగానే తన పేరును పద్మనాభరెడ్డిగా మార్చుకున్నారు. ఇప్పుడు రెడ్డిగా మారిపోయిన ముద్రగడ కూడా రాంబాబును పరామర్శించిన వారిలో ఉండటం విశేషం. మొత్తంమీద అంబటి రాంబాబును కాపు నాయకుడిగా మార్చివేశారు. ముందు ముందు ఈ ముద్ర ఆయనకు నష్టం చేయవచ్చు. తన రాజకీయ ప్రయోజనాల కోసం ఎవరినైనా సమిధలుగా మార్చుకోవడానికి జగన్‌రెడ్డి వెనుకాడరు అనడానికి ఇదొక నిదర్శనం. చిరంజీవి కుటుంబానికి, కాపులకు విడదీయరాని బంధం ఉంది. ఈ కారణంగానే పవన్ కల్యాణ్‌ను కాపులు తమవాడిగా పరిగణిస్తున్నారు. చంద్రబాబు పవన్ కల్యాణ్ మధ్య గొడవలు జరగడం లేదు కనుక కాపులను పవన్ కల్యాణ్ నుంచి దూరం చేయడం పని మొదలెట్టారు. ఈ ఎత్తుగడలను చంద్రబాబుపవన్ కల్యాణ్ ఎలా ఎదుర్కొంటారో వేచిచూడాలి. పరామర్శలను అమితంగా ఇష్టపడే జగన్‌రెడ్డి యథావిధిగా అంబటి రాంబాబు కుటుంబాన్ని పరామర్శించారు. శుక్రవారం నాడు జోగి రమేశ్ కుటుంబాన్ని పరామర్శించారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జ్ఞాననిది సేవ సంస్థ

**బేతంచెర్ల పల్లెవెలుగు ప్రతినిధి (ఫిబ్రవరి 9):-**

**-బేతంచెర్ల పట్టణంలో బేగరిపేట కాలనీకి చెందిన చిన్నారికి 20,000/-ఆర్థిక సహాయం.**




బేతంచెర్ల పట్టణం లో బేగరి పేట కాలానికి చెందిన చిన్నారి రిషిక కు తల్లి చిన్నప్పుడే మరణించిది. తండ్రి ఊరొదిలి వెళ్లిపోయారు. నోటమాటరాని ఆ చిన్నారి ఆలనాపాలనా అమ్మమ్మ మల్లేశ్వరి, తాత వెంకటేశ్వర్లు చూస్తున్నారు. వీరు కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. చిన్నారి మెదడు ఎదుగుదల లేదు.. కాళ్లూ చేతులు వంకర్లు పోయి ఎదుగుదల లేక మంచానికే పరి మితమైంది. ఆకలైనా, బాధకలిగినా నోరు తెరిచి చెప్పలేని పరిస్థితి.ఇలాంటి పరిస్థితుల్లో కూలీనాలీ చేసుకునే ఆ వృద్ధులకు చిన్నారి వైద్య ఖర్చులు భరించడం భారంగా మారింది.ఆడుతూ పాడుతూ బాల్యాన్ని గడపాల్సిన ఆ చిన్నారి కదల్లేని స్థితిలో ఆరేళ్ల రిషిక మంచానికే పరిమిత మైంది.అమ్మమ్మ తాతలే సపర్యలు చేస్తున్నారు,చిన్నారి వైద్యం కోసం వృద్ధులు ఇప్ప టికే రూ.3 లక్షల వరకు అప్పులు చేశారు ప్రస్తుతం పూటగడవడం కష్టంగా మారింది చిన్నారికి సదరం(దివ్యాంగుల) పత్రం ఉన్నా పింఛన్ ఇవ్వడం లేదు కనీసం పింఛ నైనా అందిస్తే చిన్నారి నెలవారి ఔషధాలకు అక్కరకొస్తాయని ఆ వృద్ధులు విన్నవిస్తున్నారు.వీరు మన జ్ఞాన నిధి సేవా సంస్థను సంప్రదించి సహాయం కోరారు.జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు ఆ పాపకు 20,000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో జ్ఞాన నిధి సేవా సంస్థ సభ్యులు తిమ్మయ్య,ఆనంద్, పుల్లయ్య, ప్రసాద్, శివ కృష్ణ పాల్గొన్నారు.

## తవిసికొండ గ్రామాన్ని సందర్శించిన బుగ్గన అర్జున్ రెడ్డి





**బేతంచెర్ల పల్లెవెలుగు( ఫిబ్రవరి 9):-**
బేతంచెర్ల మండల పరిధిలోని తవిసికొండ గ్రామాన్ని మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథరెడ్డి తనయుడు అర్జున్ రెడ్డి సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నాయకులు, కార్యకర్తలు అర్జున్ రెడ్డి కి ఘన స్వాగతం పలికి పూలమాలతో సత్కరించారు. గ్రామంలోని నాయకులు, కార్యకర్తలనుఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. గత వైసిపి పాలన, ప్రస్తుత టిడిపి పాలన సంక్షేమ పథకాల అమలు తీరు అభివృద్ధిపై గ్రామస్తులతో చర్చించారు. అనంతరం గ్రామానికి చెందిన వైసిపి కార్యకర్త మానికింది మహేష్ రోడ్డు ప్రమాదంలో మరణించగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి అధైర్యపడవద్దని అండగా ఉంటామన్నారు. పక్షవాతంతో బాధపడుతున్న మాజీ సర్పంచ్ మద్దిలేటిని పరామర్శించారు. కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి ,వార్డు కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి ,సింగిల్ విండో మాజీ అధ్యక్షులు రుద్రవరం నారాయణ, పట్టణ మండల కన్వీనర్లు తిరుమలేశ్వర్ రెడ్డి, పిట్టల జాకీర్ ,నాయకులు తిరుమలేశు ఎద్దులన్న, వైసిపి నాయకులు పాపసానితిరుమలేశ్వర్ రెడ్డి, కటారి కొండ మద్దిలేటి ,నాగేశ్వరరావు, కురువ వెంకటేశ్వర్లు సూర మద్దిలేటి రెడ్డి , చాకలి వెంకటేశ్వర్లు,శేశి రెడ్డి,వెంకట్రాముడు ,నాగేశ్వర్రెడ్డి, ఎల్లా కృష్ణయ్య, కృష్ణమూర్తి, ఎం. మదిలేటి, మానికింది మనోజ్, గొల్ల చరణ్, కే.శివ రాముడు పాల్గొన్నారు.

## ముగ్గురు గంజాయి విక్రేతలు అరెస్ట్

**పల్లె వెలుగు బేతంచెర్ల ప్రతినిధి (ఫిబ్రవరి 9):-**



బేతంచెర్ల పట్టణంలోని ఊరి బయట ఉన్న జగనన్న కాలనీ వెనకాల చెట్ల పొదల వద్ద డిప్యూటీ తాసిల్దార్ మారుతి మరియు వీఆర్వోలు సురేంద్రబాబు,విజయలక్ష్మి ల సమక్షంలో నంద్యాల టౌన్ కు చెందిన చాకలి మనోజ్ కుమార్, బేతంచెర్ల మండలం లో గొర్లగుట్ట గ్రామానికి చెందిన వడ్డే రత్నకుమార్ మరియు బండి ఆత్మకూరు మండలం లింగాపురం గ్రామానికి చెందిన గుర్రాల రామన్న లను అరెస్టు చేసి వారి వద్ద నుండి మూడు కేజీల గంజాయి స్వాధీనం చేసుకోవడం జరిగిందని, వీరికి గంజాయి సప్లై చేసిన నంద్యాల టౌన్ కు చెందిన మహబూబ్ బాషా మరాఠీ పరారీలో ఉన్నాడని, అతనిని పట్టుకునేందుకు స్పెషల్ టీం ను నియమించడం జరిగిందని, మండలంలో ఎక్కడ గంజాయి గురించి మరియు మట్కా, సారాయి, పేకాట లాంటి వాటిపై సమాచారం ఇస్తే వివరాలను గోప్యంగా ఉంచుతామని, నేరస్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంలో సీఐ వెంకటేశ్వరరావు, ఎస్సై రమేష్ బాబు తెలియజేశారు.

## వెట్టిచాకిరి వ్యవస్థను నిర్మూలించాలి



ఫిబ్రవరి 9,పల్లె వెలుగు

వెట్టిచాకిరి దురాచా రాన్ని రూపుమాపాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి తెలిపారు. వెట్టిచాకిరి వ్యవస్థను నిర్మూలించాలి ప్రసంగిస్తున్న జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి.వెట్టిచాకిరి దురాచా రాన్ని రూపుమాపాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి తెలిపారు. వెట్టిచాకిరి వ్యవస్థ నిర్మూలన దినం సందర్భంగా జిల్లా న్యాయ సేవాసదన్ భవనంలో ఓ కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరితోనైనా వెట్టిచాకిరి చేయించుకుంటే వారికి వెట్టి చాకిరి నిరోధక చట్టం కింద 3 సంవత్సరాల కఠిన కారా గార శిక్షతో పాటు రూ.50వేల జరిమానా విధిస్తారని తెలిపారు. వెట్టి చాకిరి వ్యవ స్థపై ప్రజలందరూ పోరాడాలని ఆయన సూచించారు. అసిస్టెంట్ లేబర్ కమిషనర్ సాంబశివరావు మాట్లాడుతూ భారత రాజ్యాంగంలోని 23 వ అధికరణం ఈ వ్యవస్థను నిషేధించిందని తెలిపారు. స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడు దామోదర్ రెడ్డి మాట్లాడుతూ వెట్టిచాకిరి వ్యవస్థకు వ్యతిరే కంగా ఈ నెల 9వ తేదీ నుంచి వారం రోజుల పాటు కర్నూలు జిల్లాలో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ తర్వాత వెట్టిచాకిరి నిర్మూలన దినం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అనంతరం జిల్లా న్యాయ సేవా సదన్ భవనం నుంచి కొండారెడ్డి బురుజు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్ప్ సిబ్బంది, చైల్డ్ వెల్ఫేర్ అధికారులు, కార్మిక శాఖ, ఎన్జీవో మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## హింస, క్రూరత్వం, కుట్రలు–వైసీపీ అజెండా





ఫిబ్రవరి 9,పల్లె వెలుగు

ప్రభుత్వాలు మారినప్పుడు కక్షసాధింపు చర్యలు సహజమని భావించే కాలంలో, చట్టాన్ని గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం. ప్రభుత్వాలు మారినప్పుడు కక్షసాధింపు చర్యలు సహజమని భావించే కాలంలో, చట్టాన్ని గౌరవిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్లడాన్ని కొందరు అలుసుగా తీసుకుంటున్నారు. చట్టబద్ధమైన పాలన దిశగా అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వ పాలననూ చేతగానితనం అనుకోవడం వైసీపీ అవివేకానికి తార్కాణం. గతంలో విపక్ష నేతలపై దాడులు జరిగినప్పుడు భావప్రకటన స్వేచ్ఛ అని సమర్థించుకున్నవారు, ఇప్పుడు అదే స్వేచ్ఛను దుర్వినియోగం చేస్తూ హద్దులు దాటుతున్నారు.చట్టమన్నా, న్యాయస్థానాలన్నా వైసీపీ నేతలకు గౌరవం ఎప్పుడూ లేదు. అందుకే అధికారంలో ఉన్నప్పుడు విచ్చలవిడితనానికి అలవాటుపడ్డారు. సాక్షాత్తూ చంద్రబాబుపై దాడి చేసి, డీజీపీతో భావవ్యక్తీకరణ అని చెప్పించారు. అంత ఘోరమైన పరిపాలన చేసి, దారుణంగా ఓడిపోయినా వారు ప్రశాంతంగా ఉన్నారు. తాము ఎన్నో చిత్రహింసలు పెట్టినా అధికార పార్టీ ఏమీ చేయడం లేదని అలుసుగా తీసుకుంటున్నారు. చట్టాన్ని అనుసరిస్తూ సాగుతున్న ప్రభుత్వ తీరును చేతగానితనంగా తీసుకున్నారు. అడ్డగోలుగా తిట్లు ప్రారంభించారు. ఇలాంటి వారికి సరైన రీతిలో బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. వైసీపీ 15 ఏళ్ల ప్రస్థానంలో... అయిదేళ్లు మాత్రమే ఆ పార్టీ అధికారంలో ఉంది. మిగిలిన కాలంలో ప్రజలు ఆ పార్టీని తిరస్కరించారు. అయితే దానిపై వారు ఎంత మాత్రం ఆలోచన చేయడం లేదు. బూతు మాటలు, కవ్వింపు చర్యలతో వైసీపీ 2.0 కోసం కలలు కంటున్నారు జగన్మోహన్ రెడ్డి. తాను సుపరిపాలన అందించానని, తన హయాంలో ప్రజలు సుభిక్షంగా ఉన్నారని చెప్పే ప్రయత్నం చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వలంటీర్లను రాజకీయ అవసరాలకు వాడుకుని రోడ్డున పడేసిన జగన్, ఇప్పుడు తన సొంత పార్టీ నేతలను కూడా అదే బాటలో నడిపిస్తున్నారు. బూతులు మాట్లాడితేనే పదవులు, గుర్తింపు దక్కుతాయనే భ్రమలో ఉన్న నేతలు... ఆ భాష వల్లే ప్రజల్లో చీదరింపునకు గురవుతున్నారు. వ్యక్తిగత ప్రతిష్ఠను పణంగా పెట్టి, పార్టీ కోసం తిట్లు తింటున్నా, కనీసం నైతిక మద్దతు ఇచ్చే నాథుడు లేకపోవడం వైసీపీ నేతల దుస్థితికి అద్దంపడుతోంది. పల్నాడులో బోండా ఉమామహేశ్వరరావు కారుపై జరిగిన దాడి ఇప్పటికీ సోషల్ మీడియాలో కనిపిస్తూనే ఉంటుంది. అప్పట్లో ఇనుప రాడ్లతో దాడి చేశారు. దానిని ప్రోత్సహించింది అప్పటి వైసీపీ పాలకులు కాదా? విషయంలో, విలువలు అంటూ ఉపన్యాసాలు చేస్తున్నారు. తాను చేస్తే నీతి.. ఎదుటివాడు చేస్తే బూతు అన్నట్టు హంగామా చేస్తున్నారు.

# శరవేగంగా ఆరోగ్యసేవా భవనాల నిర్మాణం

ఫిబ్రవరి 9,పల్లె వెలుగు

ప్రజలకు సత్వర వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా యద్దనపూడి మండల పరిధిలో పూనూరు గ్రామంలో వేగంగా రెండు ఆరోగ్య సేవా భవనాలను నిర్మిస్తున్నారు. దాదాపు 50 ఏళ్ల క్రితం నుంచి ఉన్న హోమియా హాస్పిటల్ భవనం శిథిలదశకు చేరడంతో, నూతన భవన నిర్మాణానికి 33 లక్షల రూపాయలు ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. పాత హోమియా వైద్యశాల భవనాన్ని కూల్చారు. దాని స్థానంలో నూతన భవన నిర్మాణ పనులు చేపట్టారు. అందుకు సంబంధించి ప్రస్తుతం పునాదుల దశ వరకు పనులు చకాచకా జరుగుతున్నాయి. అదేవిధంగా గ్రామంలో ఉన్న రెండు గ్రామ సచివాలయాల పరిధిలో రెండు హెల్త్ క్లినిక్‌లు భవన నిర్మాణాలకు ప్రభుత్వం నిధులు మంజూరుచేసింది. వాటిలో ఒక హెల్త్ క్లినిక్ భవనాన్ని 36 లక్షల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్నారు. అందుకు సంబంధించి సిమెంటు, ఇనుముతో పిల్లర్లను నిలబెట్టారు. ఇక రెండవ హెల్త్ క్లినిక్ భవన నిర్మాణానికి ఇంతవరకు స్థలం ఎంపిక చేయకపోవడంతో పనులు ప్రారంభించలేదు. రెవెన్యూ అధికారులు గ్రామంలో రెండవ హెల్త్ క్లినిక్‌ను నిర్మించడానికి స్థలాన్ని ఎంపికచేసే పనిలో ఉన్నారు. వీలైనంత త్వరగా రెండవ హెల్త్ క్లినిక్ పనులను ప్రారంభిస్తారని సోమవారం పంచాయతీ కార్యదర్శి భాగ్యరాజా తెలిపారు. కాకతీయ వీరవనిత రాయగజకేసరి రాణి రుద్రమదేవి వీరమరణాన్ని ధృవీకరిస్తున్నది. చందుపట్లకు ఆ పేరు ఎలా వచ్చింది. ప్రస్తుతం గ్రామంలో ఉన్న వాగు, చెరువు ప్రాంతమంతా నాడు చంద్ర చెట్లు ఎక్కువగా ఉండేవట. వాటిని కొట్టేసి చిన్న గ్రామాన్ని నిర్మించారు. ప్రస్తుతం రాణి రుద్రమదేవి శిలాశాసనం ఉన్న ప్రాంతంలోనే ఆనాడు గ్రామం ఉండేది. రాను రాను ముందుకు విస్తరించారు. రుద్రమదేవి మరణ శాసనంలో చంద్రుపట్ల అని రాసి ఉంది. తర్వాత కాలంలో సంద్రుపట్ల, సందు పట్ల, చివరికి చందుపట్లగా మారింది. నేటికి ఈ గ్రామంలో సంద్ర ఇంటి పేరున్న వాళ్లున్నారు. చారిత్రక ఆనవాళ్లు ఎన్నెన్నో...చందుపట్ల గ్రామంలో బృహత్ శిలాయుగం నాటి రాకాసిగూళ్ళు అనేకం ఉన్నాయి. ఈ గ్రామ పరిధిలోని పాదూరి వారి గూడెం, కందిమల్ల వారి గూడెంలో క్రీస్తు పూర్వం 1000 సంవత్సరాల క్రితం నాటి ఇనుప యుగపు సమాధులు ఉన్నాయి. 3 వేల ఏండ్ల నాటి (బృహత్ శిలా యుగపు నాటి) స్మారక శిల ఇక్కడ ఉంది. ఈ శిల ఎండాకాలంలో ఎరుపు రంగులోకి మారుతుండటం వల్ల దీనిని నెత్తుటి స్తంభం అని కూడా పిలుస్తారు. ఈ స్థంభం భూమి లోపల 6 అడుగులు, భూమి మీద 11 అడుగుల ఎత్తు, 8 అడుగుల వెడల్పు, 6 అంగుళాల మందం ఉన్న నెత్తుటి స్తంభం. ఇనుప యుగపు తెగ నాయకునికి



గుర్తుకు నిలయమని చెప్తుంటారు. రుద్రమ మరణ శాసనం పక్కనే అలనాటి సోమనాథ దేవాలయం నేడు గ్రామదేవతల ఆలయంగా పూజలందుకుంటోంది. గ్రామం మధ్యలోని గణపతి దేవాలయం, దాని సమీపంలోని గుర్రంపై స్వారీ చేస్తున్న రుద్రమదేవి రాతి విగ్రహాలు కాకతీయ శిల్పకళా వైభవానికి ప్రతీకలు. శిథిల దశలో ఉన్న గణపతి దేవాలయానికి ఇటీవల విగ్రహ పునఃప్రతిష్ట చేసి అద్భుతమైన ఆలయాన్ని నిర్మించారు పోరుగడ్డకు దండాలు.. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలంలోని ఈ ఊరి మట్టిలో ఇంకా పౌరుషాగ్ని కణకణమంటుంది. అక్కడి గాలిలో అణువణువునా వీరత్వం నిండి ఉంటుంది. స్వాతంత్ర్యోద్యమ జాడలు, తెలంగాణ సాయుధ పోరు ఆనవాళ్లు అడుగడుగున కనిపిస్తాయి. అంతకుమించి చారిత్రక నేపథ్యమూ ఉంది. అసమాన ధైర్య సాహసాలతో శత్రువుల గుండెల్ని చీల్చిన రాణీ రుద్రమదేవి ఆఖరి రక్తపు బొట్టు చిందించిందిక్కడే. 1289 సంవత్సరం నవంబర్ 27న చందుపట్ల గ్రామంలో జరిగిన యుద్ధంలో రుద్రమ మరణించింది. నకిరేకల్ నుంచి చందుపట్ల గ్రామంలోకి ప్రవేశించగానే నాలుగు అడుగుల గద్దెపై కొలువైన ఈ చారిత్రక శాసనం స్వాగతం పలుకుతుంది. ఈ శాసనం బయటపడింది. ప్రఖ్యాత చరిత్రకారుడు పరబ్రహ్మశాస్త్రి శిలాశాసనంపై అనేక పరిశోధనలు జరిపి ఈ విషయాన్ని నిర్ధారించారు. ఇటీవల దొరికిన మెడిమెకల్ శాసనం కూడా చందుపట్ల శాసనం తిరుగులేనిదని బలప రుస్తున్నట్లు చరిత్రకారుడు డాక్టర్ ద్యావనపల్లి సత్యనారాయణ నిర్ధారించారు. ఔరంగ జేబు పాలన కాలం నాటి నాణెలు కూడా ఇక్కడ లభించాయి. శాసనంతోనే వెలుగులోకి వచ్చిన చరిత్ర గ్రామ శివారులో ఉండే రా సముద్రం రుద్రమ కాలంలో తోడించిందేననిడ ఇక్కడి నుండే శత్రుసేనలను ఓడించేందుకు వ్యూహం పన్నేవారని అంటుంటారు. వీటన్నింటినీ సూచిస్తూ రుద్రమ సేనాని పువ్వుల ముమ్మడి చేయించిన త్రిపురాంతక శాసనం ఉందని అంటుంటారు. కాయస్థ అంబదేవుని వల్ల రాణి రుద్రమ హతమైనట్లు, 'సర్వాన్ ఆంధ్ర మహీపత్రస్ ఉత్వ రణముఖే యశోర్దైవాన్' అని ఆ శాసనంలో పేర్కొన్నారు. ఈ శాసనాన్ని గ్రామంలోని కొందరు ఔత్సాహికులు శిలా శాసనమని గుర్తించి 2003 నవంబర్ 27న గద్దెపై ప్రతిష్టించారు. ఇక్కడ చెప్పుకోవాల్సిన మరో ముఖ్య విషయమేంటంటే.. రుద్రమతో సహా ఇతర కాకతీయ రాజులు ఈ గ్రామం నుంచి శ్రీశైలంకు వెళ్లేవారట. ఈ ఊరి గుండా నేరుగా శ్రీశైలానికి రహదారి ఉండేదంటుంటారు. పిల్లలమర్రి, ఇనుపాముల, చందుపట్ల, పానగల్లు పట్టణాల మీదుగా కాకతీయ రాజుల పయనం సాగేదని అక్కడ కనిపించే శిథిలమైన రోడ్లు ఇతర కట్టడాలు సూచిస్తున్నాయని చరిత్రకారులు చెప్తున్నారు. యువజన సంఘం కృషితో రుద్రమ విగ్రహం.. రుద్రమదేవి శివసాయిజ్యం పొందడాన్ని ధ్రువీకరిస్తున్న శాసనం వెలుగులోకి తేవడానికి చందుపట్ల గ్రామంలోని వివేకానంద యువజన మండలి కృషి చాలా ఉంది. అప్పటి కలెక్టర్ పురుషోత్తంరెడ్డి రూ.80 వేలు సహాయం చేయడంతో ఒక గద్దె నిర్మించారు. గ్రామస్థుల సహకారంతో ఆరున్నర లక్షల క్వింటాళ్ల బరువుతో ఈ విగ్రహాన్ని రూపొందించారు. గ్రామస్థుల కష్టానికి ఫలితంగా ప్రతిష్టకు నోచుకున్న శాసనం వివరాలు దూరవిద్యను అభ్యసించే ఎంఏ తెలుగు విద్యార్థులకు ప్రథమ సంవత్సరంలో పాఠ్యాంశంగా చేర్చారు. దీనిని ప్రతిష్ఠ చేసిన తర్వాత ఎంఏ తెలుగులో, ఇంటర్మీడియట్ చరిత్రలో, ఏడో తరగతి చరిత్రలో సైతం చందుపట్ల శాసనం పాఠ్యాంశంగా చేర్చేలా పాఠ్యప్రణాళిక సంఘం వారిని ఒప్పించి చేర్పించారు. మొదటి సంత చందుపట్లలోనే.. నకిరేకల్ పట్టణంలో నాడు 9వ జాతీయ రహదారి నిర్మించక ముందు చందుపట్ల గ్రామంలోని సంత నిర్వహించేవారు. ఆ గ్రామంలో నాగుల బావి నుండి మర్రూరు గ్రామ బాట వరకు ఉన్న వీధికి ఇరువైపులా దుకాణాలు, వ్యాపార సంస్థలు, ఎడ్ల బండ్లు, జనంతో కిక్కిరిసేది. ఇప్పటికీ ఏ వస్తువు కావాలన్నా చందుపట్లకు వచ్చేవారట. సందర్శించారు. స్వామి రామానంద తీర్థ, వినోబా బావే, రావి నారాయణరెడ్డి, పుచ్చలపల్లి సుందరయ్య, నీలం సంజీవరెడ్డి, వెదిరే రామచంద్రారెడ్డి, గవ్వ భవన నిర్మాణ శంకుస్థాపనకు అప్పటి ముఖ్య మంత్రి బూర్గుల రామకృష్ణారావు విచ్చేశారు. పాఠశాల భవనాన్ని ముఖ్యమంత్రి దామోదరం సంజీవయ్య ప్రారంభించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ కాకతీయుల కాలంనాటి రాసముద్రంలో పూడిక తీతకు రూ. 2.50 కోట్లు కేటాయించారు. ఆ కార్యక్రమానికి కెసిఆర్ హాజరై ఈ గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా ప్రకటించి ప్రతి సంవత్సరం కాకతీయ ఉత్సవాలు నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. ఇంతటి ప్రాముఖ్యత గల చందుపట్ల గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దితే అన్ని రంగాలలో అభివృద్ధి చెందడంతో పాటు రుద్రమదేవి చరిత్ర తెలంగాణకు మణి మకుటంగా నిలుస్తుంది.

# సమ్మక్క ది గ్లోరీ ఆఫ్ మేడారం–అడవి అర్థం కాని చిక్కు ముడి

ఫిబ్రవరి 9,పల్లె వెలుగు

స్వేచ్ఛ.. అక్కడ నివసించే ఆదివాసీలకు ప్రకృతి ప్రసాదించిన వరం. ఋతువులు మారినా ఎన్ని ప్రకృతి వైపరీత్యాలు సంభవించినా, గుట్టు చప్పుడు లేకుండా కలిసికట్టుగా జీవిస్తుంటారు. అడవి ఉత్పత్తులను సేకరించి వాటిని అమ్ముకుని జీవనం సాగిస్తుంటారు. తమకు హాని చేసేవాళ్ళను వదలరు, తమకు సహాయం చేసిన వాళ్ళ కోసం ప్రాణం ఇవ్వడానికైనా సిద్ధపడతారు. తమకు అండగా నిలబడి పోరాటం చేసి అసువులు బాసిన వాళ్ళను దేవుళ్ళు, దేవతలను చేసి పూజిస్తారు. 'సమ్మక్కది గ్లోరీ ఆఫ్ మేడారం' అన్న ఉప శీర్షికతో కన్నెకంటి వెంకటరమణ ఒక పుస్తకాన్ని వెలువరించారు. 1994 వ సంవత్సరం నుంచి దాదాపు పదమూడేళ్ళు ములుగు డివిజన్ పీఆర్ఒగా పనిచేసినప్పుడు మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు సంబంధించి తన అనుభవాలను వ్యాసాలుగా రాసి సంకలనంగా ఆవిష్కరించారు. ఈ పుస్తకంలో సమ్మక్క, సారలమ్మ జాతర విశేషాలు, జాతర సమయంలో అక్కడ నిర్వహించే క్రతువులను చాలా లోతుకి వెళ్ళి కూలంకుష అధ్యయనంతో, పరిశోధన చేసి రాసాడు. అసలు ఈ సమ్మక్క, సారలమ్మలు ఎవరు అని చరిత్రలోకి వెళితే వాళ్ళూ మనలాగే మనుషులే. అయితే వీళ్ళు ఎలా దేవుళ్ళు, దేవతలు అయ్యారంటే మనం సమ్మక్క, సారలమ్మ చరిత్ర తెలుసుకోవల్సిందే. వేయి సంవత్సరాల క్రితం మేడారం ప్రాంతాన్ని మేడరాజులు పరిపాలించేవారు. వీళ్ళు కాకతీయులకు సామంతులుగా ఉండేవారు. మేడ రాజ్యానికి సామంత రాజు పగిడిద్దరాజు. ఈయన భార్య సమ్మక్క. వీరికి ముగ్గురు సంతానం. సారలమ్మ, నాగులమ్మ, జంపన్న సారలమ్మ భర్త గోవిందరాజు. మేడరాజ్యంలో ఒకానొక సమయంలో నాలుగేళ్ల పాటు తీవ్ర కరువు కాటకాలు రావడంతో ప్రజలు పన్నులు కట్టలేక, సామంత రాజులు కాకతీయులకు కప్పం చెల్లించలేదు. కాకతీయులు కప్పం చెల్లించలేదని కోపంతో మేడరాజ్యంపై యుద్ధానికి దిగారు. మేడరాజులైన పగిడిద్దరాజు, నాగులమ్మ, జంపన్న, సారలమ్మ, గోవిందరాజులు కాకతీయులపై వీరోచిత పోరాటం చేసి, వీర మరణం పొందారు. కాకతీయ సైన్యం చేతిలో చనిపోవడం ఇష్టం లేక జంపన్న సంపెంగ వాగులోకి దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటి నుంచి ఆ వాగు జంపన్న వాగు అయ్యింది. తన కుటుంబ సభ్యులందరూ చనిపోయారన్న వార్త తెలుసుకున్న సమ్మక్క పరాశక్తి అవతారమెత్తి యుద్ధ రంగంలోకి దిగి, కాకతీయ సైన్యాన్ని ధైర్యంగా ఎదుర్కొంది. ఓటమి తప్పదని తెలుసుకున్న కాకతీయ సైన్యం ఆమెను వెన్నుపోటు పొడిచింది. అది గ్రహించిన సమ్మక్క యుద్ధం నుంచి వైదొలిగి మేడారానికి ఈశాన్యంలో ఉన్న చిలుకల గుట్ట వైపుకు వెళ్లి అదృశ్యం అయ్యింది. అక్కడి నెమలిమినార చెట్టు వద్ద సమ్మక్క కుంకుమ భరణి మాత్రం దొరికింది. ఆ భరిణెను సమ్మక్క గుర్తుగా తెచ్చి దానికి పూజలు చేయడం అక్కడి ఆదివాసీల ఆనవాయితీడ..ఇదీ చరిత్ర..సారలమ్మ, సమ్మక్క, గోవింద రాజులు, పడిగిద్దరాజు లను కన్నెపల్లి, కొండాయి, పూనుగుండి, చిలుకల గుట్ట గ్రామాల నుంచి మేడారం గద్దెల వరకు తీసుకువచ్చే ఊరేగింపును, ఆయా గ్రామాల ప్రజలు భక్తి శ్రద్ధలతో చేసే పూజలను అద్భుతంగా వివరించాడు వెంకటరమణ.




తమ ప్రజల కోసం కాకతీయ రాజులను ధిక్కరించి, వారితో పోరాటం చేసి వీరమరణం పొందిన సమ్మక్క సారలమ్మలకు ఆదివాసీలు తమ గుండెల్లో గుడి కట్టారు. జాతరలో జరిగే ఒక్కొక్క క్రతువు మూలాల్లోకి వెళ్ళి పూర్తి సమాచారాన్ని సేకరించి ఈ పుస్తకంలో పొందుపరిచాడు వెంకట రమణ. జంపన్న వాగుపై వంతెన నిర్మాణంలో అప్పటి కలెక్టర్ తీసుకున్న చొరవ, వంతెన నిర్మాణాన్ని అడ్డుకోవాలని చూసిన వాళ్ళను ఆ గ్రామాల మహిళలు ఎదురుతిరగడం, కుంభమేళను తలపించే సమ్మక్క సారలమ్మ జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా అధికారులు తీసుకునే జాగ్రత్తలను, ఆదివాసీల సంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించే ప్రతి అంశాన్ని అక్షరీకరించాడు వెంకటరమణ. కనుమరుగవుతున్న సంస్కృతి రాబోయే తరాలు తెలుసుకునేందుకు ఈ సమ్మక్క–ద గ్లోరి ఆఫ్ మేడారం ఉపయోగపడుతుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. కాంపిటేటివ్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారు, ప్రతి ఇంట్లో తల్లిదండ్రులు తమ పిల్లలతో ఈ పుస్తకం చదివించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No 9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com